# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 2, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



16లో.. జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈవో








2 లో..

# మున్సిపల్ కార్మికుల అవస్థలు

**చేతులతోనే చెత్త తొలగింపు**

- దుస్తులు, సబ్బులు, నూనె తదితరాల అందజేయని వైనం
- పూర్తిస్థాయిలో అందజేయని పనిముట్లు
- దుర్వాసనతో అనారోగ్యం పాలు అవుతున్న మున్సిపల్ కార్మికులు

కాగా నెల రోజుల క్రితం మున్సిపల్ పాలకవర్గం ఉన్న సమయంలో కేవలం పది మంది కార్మికులకు సబ్బులు, నూనెలు, బట్టలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వాస్తవానికి కార్మికులందరికీ అన్నిరకాల వస్తువులు ఇవ్వాలి. కానీ.. ఇప్పటివరకు ఏ ఒక్కరికీ ఇవ్వలేదన్న ఆరోపణలు ఎంత గానో వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పాలకవర్గం ముగిసి ప్రత్యేధికారులు పాలన వచ్చింది. కనీసం ఇప్పుడైనా కార్మికులకు ఇవ్వాల్సిన సబ్బులు, నూనె, బట్టలు, ఆర్ఫన్స్ ఇస్తారా. అన్నది . ఇప్పటికీ కార్మికులపై నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలంటే ముఖ్య పాత్ర కార్మికులదే. ప్రభుత్వం కార్మికులకు అందజేస్తున్న దుస్తువులు, సబ్బులు, నూనె , గ్లౌజులు, మాస్కులు చెత్తను తొలగించడానికి డ్రైనేజీ శుభ్రం చేయడానికి పనిముట్లు తదితర పరికరాలు అందించకపోవడంతో మున్సిపల్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ అనారోగ్యాల పాలవుతున్నారు. ప్రతిరోజు డ్రైనేజీలు తో పాటు రోడ్లు శుభ్రం చేయాలంటే దుస్తులు మాస్క్ తదితరాలు ధరించాల్సి ఉంటుంది దుర్వాసన రావడం పనిముట్లు సక్రమంగా లేకపోవడం తో చెత్త తొలగించడానికి తట్ట ,పీ కాసి పనిముట్లు లేకపోవడం తో చేతులతో పని చేస్తూ తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు జగిత్యాల, కోరుట్ల ,మెట్పల్లి, రాయికల్, ధర్మపురి, మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ



16లో..

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ ఎనిమిది మంది మావోయిస్టులు మృతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: ఛత్తీస్‌గఢ్ మావోయిస్టులకు వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల పూజర్ కాంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు చనిపొయిన విషయం తెలిసిందే.. బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా 202 సిఆర్ పిఎఫ్ 222 బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.




# ఆపరేషన్ స్మైల్ 11 విజయవంతం

**కమీషనరేట్‌లో 88 మంది బాలలకు విముక్తి**

**బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ 11 విజయవంతంగా నిర్వహించడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన, వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు, రోడ్డుపై బిక్షాటన చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, స్టేట్ హోమ్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు.

2లో..

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూడాలి



16లో..

**కులం ఒక బలం బలగంగా పని చేస్తుంది**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఘనంగా జిల్లా ముదిరాజ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

# మున్సిపల్ కార్మికుల అవస్థలు

మొదటి పేజి తరువాయి..

ఉన్నఎన్ని రోజులు పాలకవర్గం పట్టించుకోకపోవడం, అధికారులు సైతం పట్టించుకోవడం లేదన్న ఆరో పణలు వెల్లువెత్తుతున్నాయి. దుస్తులు, ఇతరత్రా వస్తువులు అందించకపోవడంతో చేతులతోనే వట్టి చెత్తను తరలిస్తున్న కార్మికులు అనారోగ్యం బారినపడుతున్నారు. తీవ్ర దుర్గంధంలో పనిచేస్తూ ఊపి రితిత్తులు, శ్వాసకోశ సంబంధమైన వ్యాధులతో బాధపడుతున్నారు. దుస్తుల పంపిణీలో అవకతవకలు , పారిశుధ్య కార్మికులకు ఏటా దుస్తులు, సబ్బులు, నూనెలు, చెప్పులు, ఆర్ఫన్స్ ఇతరత్రా వస్తువులు అందించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీ బట్టలు ఇస్తే కార్మికులే కుట్టించుకుంటారు. కుట్టుకూలీ కిం ద రూ.300 అందిస్తారు. గతంలో ఉన్న పాలక వర్గమో.. అధికారులో తెలియదు కానీ ఓ కాంట్రా క్టరక్కు బట్టలు కుట్టే బాధ్యతను అప్పగించారు. అయితే వారు ఒక జతకు కుట్టుకూలీ రూ.800వే శారు. కార్మికులు అంతమొత్తం ఇవ్వకపోవడంతో అవి అతడి వద్దనే ఉండిపోయాయి. అప్పటినుంచి కార్మికులకు దుస్తులే లేకుండా పోయాయి. అలాగే ద కాలం వెళ్లదీస్తున్నారు. ఇటీవల మళ్లీ అతనితో బేరం కుదుర్చుకుని కొన్ని బట్టలను అతని నుంచి తీసుకున్నట్లు తెలిసింది. కానరాని సబ్బులు, నూనె, చెప్పులు.... పారిశుధ్య కార్మికులకు సబ్బులు, నూనెలు, ఆర్ఫన్స్ చెప్పులు ఇచ్చేందుకు టెండర్లు పిలుస్తుంటారు. చేతులకు బ్లౌజులు లేకుండానే చెత్తను సేకరిస్తు న్ననాణ్యత లోపం.. కార్మికులకు అందించే పరికరాలు గతంలో టెండర్లు పిలువగా నాణ్య తలేనివి సరఫరా చేశారు. శానిటేషన్కు ఉపయోగించే తట్టలు, పారలు, గడ్డపా రలు, కొడవళ్లను కొటేషన్లో టాటా కం పెనీకి సంబంధించినవి ఇచ్చి అనంతరం అవి కాకుండా ఏదో నామమాత్రపు కం పెనీకి చెందిన పరికరాలు ఇచ్చారు. దీం తో ఆ పరికరాలను కార్మికులు తిర స్కరించారు. ప్రస్తుతం అవి బల్దియాలోనే మూలనపడ్డాయి. కానీ టెండర్ దక్కించుకున్న వారికి బిల్లులు ఇవ్వ కపోవడంతో వారు అందించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా కార్మికులు ఇబ్బందులకు గురువుతున్నారు. కార్మికులు ఉత్త చేతులతోనే పూడిక తీయడంతోపాటు, పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. చెత్తాచెదారం తరలిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా తయారుచేస్తూ.. కార్మికులమాత్రం అనారోగ్యం పాలవుతున్నారు. గాడితప్పుతు న్నశానిటేషన్ జగిత్యాల బల్దియాలో శానిటేషన్ పూర్తిగా గాడి తప్పుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్మికులకు కావాల్సి న వస్తువులను సరఫరా చే యబల్దియా పారిశుధ్య కార్మికులు కపోవడంతో పాటు వాహనాల మరమ్మతుకు అధి కబిల్లులు వేస్తున్నారని ఆరోపణలున్నాయి. ఆరు వాహనాలు ఇప్పటికే కరీంనగర్లోనే మరమ్మతు పేరిట ఉన్నాయి. ఇలా శానిటేషన్ విభాగంలో ఏది చూసుకున్నా అవినీతి ఆరోపణలే అత్యధికంగా కన్పిస్తున్నాయి. గతంలో బ్లీచింగ్ పౌడర్ సైతం వాసన లేనివి ఇవ్వడంతో కౌన్సిలర్లు ఈ విషయం లేవనెత్తడంతో వెంటనే వాటిని వాపస్ పంపించారు. ప్రస్తుతం మళ్లీ ఆప్కో వారికి మున్సిపల్ వారికి సంబంధించిన దుస్తులు ఇచ్చారని, సబ్బులు, నూనెలు, ఆర్ఫన్స్, చెప్పులు, పరికరాలకు సం బంధించిన టెండర్లు జరిగాయని, త్వరలోనే వారికి అందిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. + త్వరలోనే కార్మికులకు అందజేస్తాం టెండర్ ప్రక్రియ పూ ర్తయింది. ఆప్కో వారు త్వరలోనే కార్మికులకు దుస్తులు అందించను న్నారు. సబ్బులు, కొబ్బరి నూనె, ఆర్ఫన్స్, చెప్పు లను వారం రోజుల్లో అందించేలా చూడాల్సి న బాధ్యత ఎంతైనా ఉన్నది. జగిత్యాల జిల్లాలో మున్సిపాలిటీలలో గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ పరంగా అందజేయాల్సి న వస్తువులు సబ్బులు ,నూనెలు, గ్లౌజులు, చెప్పులు, దుస్తులు, పనిముట్లు తదితర వాటిని వెంటనే అందజేసి దుర్వాసనలతో కార్మికులు అనారోగ్యాల పాలు కాకుండా చూడాల్సి న బాధ్యత అధికారులపై ఎంతగానో ఉన్నదని వెంటనే కార్మికులకు సంబంధించిన అన్ని వస్తువులు అందజేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

మొదటి పేజి తరువాయి..

ఈ క్రమంలో శనివారం ఉదయం భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మద్య హోరాహోరీగా కాల్పులు జరిగాయి.ఈ కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు చనిపోయారు.కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలకు భారీగా ఆయుధాలు లభ్యం అయ్యాయి. ఇన్సాస్ రైఫిల్ బిజిఎల్ లాంఛర్లు సహ అనేక ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఇంకా అడపాదడపా ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు సమాచారం

# సింగరేణి సెక్టార్ 2 హైస్కూల్ న్యాయవిజ్ఞాన సదస్సు



గోదావరిఖని, ప్రభాతవార్త.

మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో సింగరేణి సెక్టార్ 2 హైస్కూల్లో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అడిషనల్ సెషన్స్ జడ్జి టి.శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు చట్టాలు, అనేక విషయాలపై అవగాహన కల్పించారు. వారి కూతురు జీవన్ గ్లోరీ, కుమారుడు తరుణ్ పాల్ సైతం పాల్గొని విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ మిట్టపల్లి శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు స్వర్ణలత, రాధిక, శ్రీలత, సుజాత తదితరులున్నారు.

# ఆపరేషన్ స్మైల్ ll విజయవంతం

మొదటి పేజి తరువాయి..



ఇందులో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ 11 విజయవంతంగా ముగిసిందని సిపి తెలిపారు. కమీషనరేట్లోని ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించి టీంలు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, దానిలో కమీషనరేట్ పరిధిలో 88 మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో బాలురు 11, బాలికలు 03 మొత్తం మంది 14ని గుర్తించి 02 కేసులు నమోదు చేసి 4గురు బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాలలో చేర్పించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిధిలో బాలురు 55, బాలికలు 19 మొత్తం మంది 74 మంది గుర్తించి ఒక కేసు నమోదు చేసి ఇద్దరు బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సి న బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్ములన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.

బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన, వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వారికి, డయల్ 100కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.





# సమష్టి కృషితోనే ఆర్ఎఫ్సిఎల్లో యూరియా ఉత్పత్తి

జనవరిలో 1,10,604.33 మెట్రిక్ టన్నులు

ఉత్పత్తి వివరాలను వెల్లడించిన సిజిఎం ఉదయ్ రాజహంస



గోదావరిఖని, ప్రభాతవార్త.

సమష్టి కృషితోనే రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సిఎల్)లో యూరియా ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరుగుతుందని సిజిఎం ఉదయ్ రాజహంస ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి మాసంలో ఆర్ఎఫ్సిఎల్ నుంచి 1,10,604.33 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఇందులో తెలంగాణకు 54,555.30 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్కు 30,377.25 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 8,734.68 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 2,623.59 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్ఘడ్కు 5,643.72 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 8,669.79 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు వివరించారు. పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ఉత్పత్తి సాధించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులను సిజిఎంను అభినందించారు. ఆర్ఎఫ్సిఎల్కు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జనవరిలో సింగరేణి ఆర్జీ 2 నుంచి 85శాతం బొగ్గు ఉత్పత్తి

**140శాతం ఓబి తొలగింపు - వివరాలను వెల్లడించిన జిఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా నుంచి జనవరి నెలలో 10,82,700 టన్నులకు గాను 9,22,705 టన్నులతో 85శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు జిఎం బి.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గడిచిన 10 నెలల లక్ష్యాలలో 77,32,300 టన్నులకు గాను 72,59,532 టన్నులతో 94శాతం ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఆర్జీ 2 ఏరియా నుంచి 6,28,899 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని, అలాగే ఓబి తొలగింపు లక్ష్యాలలో 44,10,000 క్యూబిక్ మీటర్లకు గాను 61,68,766 క్యూబిక్ మీటర్లకు గాను 61,68,766 క్యూబిక్ మీటర్లతో 140శాతంగా సాధించినట్లు జిఎం బి.వెంకటయ్య తెలిపారు. రాబోయే రెండు నెలల కాలంలో ఏరియాకు కేటాయించిన లక్ష్యాలు సాధించేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఆర్జీ 2 ఏరియాను అన్ని రంగాల్లో ముందుంచేందుకు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు సహకరించాలని కోరారు.



# ఉచిత కంటి వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్లోని నూరాని అరబిక్ స్కూల్లో డాక్టర్ భవ్య కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చేపట్టారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవ్య వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మీర్ జాకీర్ అలీ, జనరల్ సెక్రటరీ షేక్ హుస్సేన్ బాజీ, జాయింట్ సెక్రటరీలు ఎండి.హుసేన్, ఎండి.ముబీన్, కోశాధికారి సయ్యద్ మోహిన్, లీగల్ అడ్వైజర్ ఎండి.షానవాజ్, చీఫ్ సెక్రటరీ ఎండి.మునవర్, వైద్య సిబ్బంది సుమా, భాగ్య, షాహిద్, ఆటో యూనియన్ మాజీ జనరల్ సెక్రటరీ సయ్యద్ బురఖాన్, అఫ్జల్, టిప్పు, అన్వర్, ఆఫ్రిది, షఫీ, సయ్యద్ ఖాదర్ అలీ తదితరులున్నారు.

# కుంభమేళాలో తప్పిపోయిన మహిళలను సురక్షితంగా ఇండ్లకు చేరిక

- ఎస్పీ చొరవతో ఉత్తర ప్రదేశ్ పోలీసుల సహాయంతో మహిళల ఆచూకీ లభ్యం
- కృతజ్ఞతలు తెలియజేసిన మహిళాల కుటుంబ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో పాల్గొనడానికి జగిత్యాల జిల్లాకు చెందిన 11 మంది మహిళలు ఈ నెల 27న ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సులో బయలుదేరారు. 29వ తేదీ సాయంత్రం వారు ప్రయాగ్రాజ్ లోని సంఘం ఘాట్ వద్దకు చేరుకున్నారు. అక్కడ గంగానదిలో పుణ్యస్నానం చేయడానికి రెండు గ్రూపులుగా విడిపోయి వెళ్లారు. ఈ క్రమంలో ఏనుగుల బుచ్చవ్వ, మరో ముగ్గురు మహిళలు బెల్లపు సత్తవ్వ, వీర్ల నరసవ్వ, ఆది రాజవ్వ జనసందోహంలో తప్పిపోయారు. జిల్లాకు చెందిన 4 గురు మహిళలు తప్పిపోయిన విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ గారు వెంటనే తప్పిపోయిన మహిళల యొక్క వివరాలు తెలుసుకొని ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్రాజ్ పోలీస్ వారి సహాయంతో తప్పిపోయిన నలుగురి మహిళల యొక్క ఆచూకీ కనుక్కోవడం జరిగింది. ఈరోజు ఉదయం వారిని జగిత్యాలకు



తీసుకురావడం జరిగింది. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని తప్పిపోయిన మహిళలను సురక్షితంగా తీసుకురావడంలో కృషి చేసిన జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, మెట్పల్లి డిఎస్పీ శ్రీ రాములుకు తప్పిపోయిన మహిళల కుటుంబాల సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నేరాలు-దారుణాలు

## సుద్దాలలో గంజాయి లభ్యం

### -పోలీసుల అదుపులో గంజాయి నిందితుడు

ప్రభాతవార్త కోనరావుపేట: కోనరావుపేట మండలం సుద్దాలలో గంజాయి లభ్యమైనట్లు సమాచారం. వేములవాడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు. గంజాయిని రవాణా చేస్తుండగా సుద్దాల గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. ఒక వ్యక్తి పరారీ కాగా మరో వ్యక్తి రాజేశ్ వద్ద సుమారు 50 గ్రాముల గంజాయి లభ్యం కావడంతో నింధితున్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.. సమాచారం

## ఆటోలో నుండి పడి చిన్నారి మృతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



పాఠశాల నుండి ఇంటికి వెళ్తున్న ఆటోలోంచి పడి చిన్నారి(విద్యార్థిని) మృతి చెందిన సంఘటన గొల్లపల్లి మండలం లో చోటుచేసుకుంది. గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణం రవీందర్ ,లత ల కుమార్తె స్పందన (7) చిల్వాకోడూర్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతుంది ప్రతిరోజు లాగే శనివారం ఉదయం ఆటోలో పాఠశాలకు పంపించారు. సాయంత్రం పాఠశాల నుండి ఇంటికి ఆటోలో తిరిగి వెళుతున్న క్రమంలో గోవిందు పల్లె బస్టాండ్ వద్ద ఆటోలో నుండి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న పాప కళ్ళముందే విగత జీవిగా మారడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో ని స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ లక్షల డప్పులు వేయిల గొంతులు అనే నినాదం తో ఎస్సి వర్గీకరణ అమలుకై ఈ నెల 7న చలో హైదరాబాద్ భారీ ప్రదర్శన విజయవంతం చేయాలని చలో హైదరాబాద్ లక్ష డప్పులు పోస్టర్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని మండలాల అన్ని గ్రామాలు మాదిగ పల్లె లు అధిక సంఖ్యలో పాల్గొని సంకకు డప్పు వేసుకొని ప్రతి ఒక్క ఇంటి నుండి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుమల గంగారం, సురుగు శ్రీనివాస్, బెజ్జంకి సతీష్, అరికెళ్ళ సతీష్, కొల్లూరు సురేందర్, మోతినపల్లి సతీష్, నక్క సతీష్, నక్క రమేష్, పాడేటి సునీల్, దాసరి సతీష్, బాపూరావు గంగన్న, మల్యాల జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## వారసంతలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం

ప్రశంసించిన ప్రజలు

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ పట్టణంలోని వారసంతలో గత కొన్నేళ్లుగా ఉన్నటువంటి ట్రాఫిక్ సమస్య,రాయికల్ పట్టణ ఎస్సై సుధీర్ రావు చొరవతో పరిష్కారం అయ్యింది. భారీ వాహనాలు, ఫోర్ వీలర్ వాహనాలు వారసంతగుండా వెళ్లకుండా, భారీకేడ్లను ఏర్పాటు చేశారు. అలాగే వారసంతలో తోపుడు బండ్లు నడిరోడ్డు మీదికి వచ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా, మరియు నడిరోడ్డు మీద తోపుడుబండ్లను పెట్టే వారి వివరాలను కానిస్టేబుళ్ల సేకరించి, వారసంతకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలిగించద్దని వారికి తెలిపారు. నడిరోడ్డు మీద తోపుడుబండ్లను పెట్టినట్లయితే,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన రాయికల్ ఎస్సైని మరియు కానిస్టేబుళ్లను ప్రజలు ప్రశంసించారు.

## 4న ప్రెస్‌క్లబ్‌లో పుస్తకావిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 4న గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో అస్పృశ్య యోధుడు మరో పుస్తకావిష్కరణ కార్యక్రమం, సభ నిర్వహించడం జరుగుతుందని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ, బివివి ట్రస్ట్ నిర్వాహకులు వై.యాకయ్య, జర్నలిస్టు మాదాసి రామ్మూర్తి, అరసం రాష్ట్ర కార్యదర్శి ఏలేశ్వరం వెంకటేష్ తెలిపారు. సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అస్పృశ్య జీవితం ఆధారంగా కార్మిక నాయకుడు బిక్షమయ్యపై ప్రముఖ రచయిత కాలువ మల్లయ్య రాసిన అస్పృశ్య యోధుడు నవలను, లాల్, నీల్ ఐక్యత నేపథ్యంలో పలువురు ప్రముఖులతో బొజ్జ బిక్షమయ్య చేసిన టివి ఇంటర్వ్యూల సంపుటి బుద్ధుడు నుంచి గద్దర్ వరకు పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించడం జరుగుతుందని

## ఎరువు దుకాణాల ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి ఎరువుల దుకాణాల్లో బీర్పూర్ మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ శనివారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. తనిఖీలలో భాగంగా యూరియా స్టాక్ వివరాలు మరియు గోడౌన్స్ ని తనిఖీ చేసినట్లు ఏవో రాజ్ కుమార్ తెలిపారు.ఎరువుల డీలర్లు ఎం ఆర్ పి ధరలకే ఎరువులను అమ్మాలని మరియు స్టాక్ వివరాలు తెలిసేలా షాప్ లో బోర్డు ఏర్పాటు చేయాలని, రైతులకు తప్పకుండా రశీదు ఇవ్వాలని అదే విధంగా స్టాక్ రిజిస్టర్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు..ఎవరైనా డీలర్లు ఎం ఆర్ పి కంటే ఎక్కువ ధరలకు ఎరువుల విక్రయించినట్లు తెలిస్తే లైసెన్సు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగిందని ఏవో తెలియజేశారు.

## వేలగొంతులు... లక్ష డప్పుల మహార్యాలీకి మద్దతు

### - ఎంఎల్ఎఫ్ లాయర్ బార్ అసోసియేషన్ ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల మహార్యాలీకి మాదిగ లాయర్ ఫెడరేషన్ (ఎంఎల్ఎఫ్) మద్దతు తెలుపుతూ శనివారం గోదావరిఖని కోర్టు నుంచి డప్పులతో ర్యాలీగా బయలు దేరి ప్రెస్‌క్లబ్ వరకు కొనసాగించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు జూపాక వెంకటి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలలో ఉండే 59 ఉప కులాలకు అందాలని మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నారని అన్నారు. న్యాయవాదులు ఆసంపల్లి రవి, ఇరుగురాల్ల సంతోష్, బల్మూరి అమరేందర్ రావు, పులిపాక రాజ్‌కుమార్, సంజయ్ కుమార్, ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్ కన్వీనర్ కన్నూరి ధర్మేందర్ మాదిగ, పల్లెబాబు, కాసిపాక రాజయ్య, మడిపల్లి దశరథం, జీవన్, వడ్లూరి శ్రీనివాస్, కోటిపల్లి దుర్గాప్రసాద్, దాసరి ఎల్లయ్య, పల్లె రాజయ్య తదితరులున్నారు.

## సానుకూలంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త.

2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం సామాన్యులను దృష్టిలో పెట్టుకొని అత్యంత సానుకూలంగా బడ్జెట్ ప్రవేశ పెట్టారని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ తెలుగు ప్రసంగాన్ని ప్రారంభిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంకు సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గంటన్నర పాటు తన బడ్జెట్ ప్రసంగంలో మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని అత్యంత ఉపయోగకరమైన రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపుతోపాటు పలు భారీ ప్రకటనలు చేశారని తెలిపారు.

## ఏఎల్ఎం ను సన్మానించిన గ్రామ రైతులు

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో ఏఎల్ఎం గా విధులు నిర్వహిస్తున్న వరుణ్ ను గ్రామ రైతులు, కుల సంఘాల పెద్దలు శాలువాతో సన్మానం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలోని రైతులకు విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు రాకుండా వ్యవసాయ,గృహ అవసరాలకు అంతరాయం లేకుండా రాత్రి ,పగలు సేవలందిస్తున్న వరుణ్ ను రైతులు ,రైతు సంఘాల, యాదవ సంఘం, ముదిరాజ్ సంఘం పెద్దలు మరియు వినాయక జంక్షన్ యూత్ సభ్యులు గ్రామస్తులందరూ కలిసి శాలువాతో సన్మానం చేసి చేసిన సేవల పట్ల కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండల కేంద్రంలో మార్కండేయ జయంతి వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రాల్లో మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై ప్రత్యేకపూజలు జరిపించారు వారితోపాటు మండల అధ్యక్షుడు వేముల సుభాష్ నగునూరి నర్స గౌడ్ పెద్దవేణి నవీన శంకర్ మహేష్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోగా శ్రావణి వారితో మండల అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్ రాగ మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు జరిపించారు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు బండారి మహేష్ మార్కండేయ కమిటీ అధ్యక్షుడు పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ చేసిన ఏవో

గొల్లపల్లి ప్రభాతవార్త :

నిబంధనలకు విరుద్ధంగా రైతులకు పురుగుమందులు అంటగడుతున్నారన్న రైతుల ఫిర్యాదు మేరకు శనివారం రోజున ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏవో కరుణ.గొల్లపల్లి మండలంలోని ఎరువుల దుకాణాలలో పురుగుమందులు తీసుకుంటేనే ఎరువుల బస్తాలు ఇస్తున్నారని రైతులు ఏవో కు ఫిర్యాదు చేయడంతో మండలంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని శ్రీ సత్యనారాయణ ఫర్టిలైజర్ షాపులో నిబంధనలను పాటించడం లేదని నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ రిజిస్టర్ ల ప్రకారం బోర్డును ఏర్పాటు చేయకపోవ టంతో ఈ పాస్ బుక్ స్టాక్ రిజిస్టర్ కు పొంతన లేకపోవడంతో స్టాక్ సేల్ ఇచ్చినట్టు ఏవో కరుణ తెలిపారు.

# కోరుట్ల వార్త

## టాటా ఏఐఏ 95 లక్షల భీమా చెక్కు అందజేత

భీమారం, ప్రభాతవార్త:




ఒక కుటుంబ యజమాని లేని పక్షంలో ఆ కుటుంబానికి అండగా ఉండే ఏకైక సాధనం ఇన్సూరెన్స్ అని టాటా ఏఐఏ కరీంనగర్ జిల్లా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సూర రామకృష్ణా రెడ్డి అన్నారు. భీమారం మండలంలోని రాగోజీపేట గ గ్రామానికి చెందిన అరిసెల్లి వెంకటేశం 2023 మార్చి నెలలో టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కంపెనీలో 50 లక్షలు విలువ చేసే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం జరిగింది. అరిసెలు వెంకటేశం ప్రమాదవశాత్తు దసరా రోజున విద్యుత్ షాక్ తో చనిపోవడం జరిగింది. మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి సాధారణ భీమా 50 లక్షలు, ప్రమాద బీమా 45 లక్షలు మొత్తం కలిపి రూ. 95 లక్షలు విలువ చేసే చెక్కుని వారి భార్య సరిత, వారి తల్లిదండ్రులకు వారి నివాసంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రామకృష్ణా రెడ్డి టర్మ్ ఇన్సూరెన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆదర్శ కుమార్ బ్రాంచి ప్రతినిధులు బాపు రెడ్డి, బొమ్మ సాయి శరణ్, రాజేందర్, సతీష్, సత్యజిత్, ప్రశాంత్, రమేష్ పాల్గొన్నారు.

## నారాయణరెడ్డికి ఘన నివాళి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి చిన్న నారాయణరెడ్డి శనివారం మృతిచెందగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని ఆయన కుటుంబానికి అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు చేపూరి కృష్ణారెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ పడాల లచ్చయ్య, మల్లారెడ్డి, నాని ప్రసాద్, ఇమ్మడి మహేష్, దాసరి రాజం, పోచమ్మల గంగాధర్, బద్దం రాజారెడ్డి తదితరులున్నారు.

## మాజీ కౌన్సిలర్‌కు ఘన సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 19వ వార్డ్ మాజీ కౌన్సిలర్ నజియా పర్వీన్ ఎం ఏ నయీం లను వార్డు ప్రజలు స్థానిక హైదర్ గూడ మంచినీళ్ల బావి వద్ద ఘనంగా సన్మానించారు. సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు మాకు మంచి చెడులకు చేదోడువాదోడుగా ఉంటూ మా కష్ట సుఖాలలో పాలుపంచుకొని వార్డును అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మాకు చేరవేస్తూ మాకు అండగా ఉన్నారనన్నారు. ఇక ముందు కూడా మేము మీతో మీరు మాతో అలాగే ఉండాలని వార్డ్ ప్రజలు అన్నారు. అనంతరం నజియా నయిం మాట్లాడుతూ వార్డ్ ప్రజల ఆశీర్వాదంతో మీరు ఇచ్చిన ప్రోద్బలంతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మీ ఆశీర్వాదం మీ ప్రోద్బలం నాకు ముందు ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం డి నయీముద్దీన్ సాబ్, ఎం డి అజమాతుల్లా సాబ్, ఎండి కరీం ఉద్దీన్ సాబ్, ఎం డి రషీద్ సాబ్,ఎం డి రాజియుద్దీన్ సాబ్,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మాల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎస్సీ మాల సంఘ సమావేశం నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సంఘం అధ్యక్షులుగా అంగడి స్వామి, ఉపాధ్యక్షులుగా భూరం అరుణ్, సలహాదారునిగా ముద్దమల్ల గంగాధర్, కోశాధికారిగా ఎర్ర సంజీవ్, కొలకని గొస్కుల గంగారాం లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూత నంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాల సంఘం యొక్క బలోపే తానికి ఎల్లవేళలా కృషి చేస్తామని, కుల సభ్యులందరిని కలుపుకొని ముందు కెళ్తామన్నారు. ఇట్టి అవకాశాన్ని కల్పించిన కుల సభ్యులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## గల్ఫ్ మృతుడి కుటుంబాన్ని, పద్మశాలి సంఘం అధ్యక్షుడినికి పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త:



నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణానికి చెందిన ఎండి చాంద్ ఇటీవల గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియాలోని రియాద్ లో మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పట్టణంలోని చాంద్ స్వగృహంలో అతని కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలనే తీసుకొచ్చిన గల్ఫ్ పాలసీలో భాగంగా మృతుడి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా త్వరలోనే ప్రభుత్వం నుండి అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ అక్క ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్,, ఏంబేరి, నాగభూషణం, అసద్ ఇమ్రాన్, అప్సర్ తదితరులున్నారు.

## విద్యార్థులకు అల్పాహారం అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రము నిర్వహించే ప్రత్యేక తరగతులు శనివారం నుంచి ఉత్తేజం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అల్పాహారం అందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకుంటూ, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత 100 విద్యార్థులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ ప్రసాద్,కృష్ణ మోహన్ రావు, సైపుద్దీన్, యూసఫ్ అలీ , కృష్ణమాచారి, కిషన్,శంకరయ్య, అశోక్, లత,చంద్రశేఖర్, భూమేశ్వర్ లు పాల్గొన్నారు

## రైతు మధ్యతరగతి ప్రజల బడ్జెట్ ఇది

**- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి**

కథలాపూర్ ఫిబ్రవరి1 (ప్రభాతవార్త):

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాల సీత రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు మధ్య జరిగిన ప్రజలకు అనుకూలంగా ఉందని జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కుడి పెల్లి గోపాల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతు మరియు మధ్య తరగతి ప్రజల బడ్జెట్ రైతు లకు కిసాన్ క్రెడిట్ కార్డ్ ల ద్వారా ఇచ్చే రుణ పరిమితి పెంపు 5 లక్షల పెట్టు బడికి సంబంధించిన చాలా ఉపయోగము గా ఉంటుంది పప్పు ధాన్యాల ధరలు పెంపు మరియు ప్రోత్సాహం తో రైతులకు మేలు జరుగుతుంది మధ్య తరగతి ప్రజలు 12 లక్షల పన్ను మినహాయింపు మంచి నిర్ణయం దేశ ప్రజల మర్చి పోని రోజు అని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యకులు కోడిపల్లి గోపాల్ రెడ్డి అన్నారు దేశ ప్రధానిమోడీ కి ధన్యవాదాలు తెలిపారు.

## రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు పట్ల టిఆర్టిఎఫ్ హర్షం

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతి సాయికృష్ణ**

కథలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 1:



కేంద్ర ప్రభుత్వం 202526 బడ్జెట్ లో రూ. 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపులు ప్రతిపాదించడాన్ని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) హర్షిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతి సాయికృష్ణ తెలిపారు. అయితే, పాత రెజ్యూమ్ లో ఏలాంటి పెంపుదల లేకపోవడం సరికాదని పేర్కొన్నారు.పాత రెజ్యూమ్ లో ఏలాంటి మార్పులు లేకపోవడం వల్ల గృహ నిర్మాణ రంగం, హెల్త్ ఇన్సూరెన్స్, జీపిఎఫ్ లో పొదుపు, ఉన్నత విద్యా రుణాలను నిరుత్సాహపరిచేరకంగా ఉందని, పై రంగాలకు ప్రోత్సాహం ఉపసంహరణ, దేశ ఆర్థిక అభివృద్ధికి అవరోధమని పేర్కొన్నారు.రూ. 12 లక్షల ఆదాయం పైన వారికి రూ. 4 లక్షల నుండే తిరిగి పన్నును ప్రభుత్వం రాబడుతుందని, ఇది కనీసం రూ.5 లక్షలకు పెంచాలని, స్టాండర్డ్ డిడక్షన్ రూ.2 లక్షలకు పెంచాలని టిఆర్టిఎఫ్ గట్టిగా డిమాండ్ చేసిందని తెలిపారు.ఇది కేవలం పాత రెజ్యూమ్ నుండి కొత్త రెజ్యూమ్ కు మార్చే ఎత్తుగడలో భాగమే నేటి టాక్స్ విధానమన్నారు.కేంద్ర ప్రభుత్వం, గౌరవ కేంద్ర ఆర్థిక శాఖ మాత్యులు, గృహ నిర్మాణ రంగం, మరియు ఆరోగ్య సంరక్షణ మరియు ఉద్యోగుల పొదుపుకు సంబంధించి దేశ ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ప్రతిపాదనల్లో ఈ సహేతుకమైన సవరణలు చేసి చట్టం చేయాలని చేయాలని కోరారు.

## శివ మార్కండేయ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

కథలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి1:

కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శివ భక్త మార్కండేయ జాతర మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.. స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు నాగరాజు ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి

భీమారం/ మేడిపల్లి ప్రభాతవార్త:

భీమారం మండలం లోని మన్నెగూడెం, మేడిపల్లి మండలంలోని కొండాపూర్ పోరుమళ్ళ గ్రామాల్లో పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కులస్తులంతా కలిసి మార్కండేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ మార్కండేయ అష్టోత్తర పూజ, స్తోత్రాలను పఠించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మ శాలి సేవా సంఘం అధ్యక్షులు గొనె రవీందర్, కోశాధికారి చిలువేరి శంకర్, పద్మశాలి కులస్తులు, కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.



# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ 11 విజయవంతం

**-జిల్లాలో 30 మంది బాల కార్మికులకు విముక్తి**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్ ఇన్స్పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్,ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది ఇందులో 30 మంది బాలకార్మికులను గుర్తించి సిడబ్ల్యుసి (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ముందు హాజరుపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను



నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుంది అని అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు అని తెలిపారు. బాల కార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు . పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ 11 విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## స్త్రీనిధి పాస్ మిషన్ పంపిణీ చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం స్త్రీనిధి రుణాలకు సంబంధించి ఇక నుండి రుణ వాయిదాలను పాస్ మిషన్ ద్వారానే వాయిదాలు వసూళ్లు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు శనివారం రోజున జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గ్రామ మహిళ సమాఖ్య పట్టణ మహిళ సమాఖ్య ప్రతినిధులకు స్త్రీనిధి పాస్ మిషన్ లను పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది వాయిదాల రికెవరికి సంబంధించి బ్యాంకులకు వెళ్లకుండా నేరుగా గ్రామ ఐక్య సంఘం పట్టణ స్లమ్ సమాఖ్య వద్ద ఉన్న పాస్ బుక్ ద్వారా చెల్లింపు లు చేసుకోవచ్చునని వీటిని సద్వినియోగం చేసుకొని వాయిదాలు సక్రమంగా జరిగేలా వి.ఓ.ఏ.లు ఆర్.పి.లు చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్.ఎం. రామ్ నారాయణ డిపియం లు భారతి మల్లేశం మెప్మా ఏ.ఓ. శ్రీనివాస్ డి.ఎం.సి. సునీత సి.ఓ. శరణ్య స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు రాణి సాహిత్య గీతాంజలి పలువురు శ్రీనిధి సిబ్బంది ఆయా గ్రామ సమాఖ్య ప్రతినిధులు వి.ఓ.ఏ.లు ఆర్.పి.లు పాల్గొన్నారు

## మార్కండేయ జయంతి వేడుకల్లో జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా సారంగపూర్ మండలం అర్పపల్లి గ్రామంలోని మార్కండేయ దేవాలయంలో శనివారం జరిగిన పూజలలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పలువురు సారంగాపూర్ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం హోమంలో పాల్గొని భక్తులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ చెల్గల్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఎస్ లక్ష్మి మనోహర్ సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సుమారు 105 పశువులకు చూడి పరీక్షలు గర్భకోశ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందించినట్లు డాక్టర్ లక్ష్మి మనోహర్ డాక్టర్ బోనగిరి నరేష్ తెలియజేశారు దూడలకు నట్టల నివారణ మందులు విటమిన్ ఎ ఇంజెక్షన్లు ఇచ్చినట్లు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు పాడి రైతులకు పశు పోషణ పశుగ్రాశ పెంపకం ఉపయోగాలు ఖనిజ లవణ మిశ్రమం ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు పాడి రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు పశుపోషణలో సమీకృత దాణా అందించి పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో సహాయక సిబ్బంది లైవ్ స్టాక్ అసిస్టెంట్లు రవీందర్ నాగేందర్ రెడ్డి వెటరినరీ అసిస్టెంట్ రమేష్ కార్యాలయం సహాయకులు అహ్మద్ అనిల్ రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి సన్మానం

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ మండలం కొత్తపేట్ ఉన్నత పాఠశాల లో రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రతిభ పోటీలలో ప్రథమ స్థానం లో నిలిచిన విద్యార్థి షేక్ ఖలీల్ ను శనివారం సన్మానించారు.ఇంగ్లీష్ ఉపాధ్యాయులు చిరంజీవి ని అభినందించారు. హైదరాబాద్ లోని అనురాగు యూనివర్సిటీ లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 31 న నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రతిభ పోటీలలో విద్యార్థి షేక్ ఖలీల్ ప్రథమ స్థానం లో నిలిచాడు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు బి. వేణుగోపాల్ రావు, దాసరి కృష్ణ హరి, చెట్పల్లి బాపురావు, ద్యావనపల్లి సురేందర్, గడికొప్పుల నరేష్, పద్మావతి, స్వప్న, గంగాధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో ని స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ లక్షల డప్పులు వేయిల గొంతులు అనే నినాదం తో ఎస్సి వర్గీకరణ అమలుకై ఈ నెల 7న చలో హైదరాబాద్ భారీ ప్రదర్శన విజయవంతం చేయాలని చలో హైదరాబాద్ లక్ష డప్పులు పోస్టర్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని మండలాల అన్ని గ్రామాలు మాదిగ పల్లెలు అధిక సంఖ్యలో పాల్గొని సంకకు డప్పు వేసుకొని ప్రతి ఒక్క ఇంటి నుండి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుమల గంగారం, సురుగు శ్రీనివాస్, బెజ్జంకి సతీష్, అరికెళ్ళా సతీష్, కొల్లూరు సురేందర్, మోకినపల్లి సతీష్, నక్క సతీష్, నక్క రమేష్, పొడేటి సునీల్, దాసరి సతీష్,బాపూరపు గంగన్న,మల్యాల జీవన్, తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## రాయికల్ పట్టణంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ పట్టణంలోని మార్కండేయ స్వామి దేవస్థానంలో మార్కండేయ జయంతి సందర్భంగా రుద్రాభిషేకం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, మంటపారాధన, మార్కండేయ స్వామి పూజ, రుద్ర హోమం పూర్ణాహుతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. తదుపరి ఇటీవలే మున్సిపాలిటీ పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా చైర్మన్ మోర హన్మండ్లు, కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ, మ్యాకల అనూరాధ రమేష్ ,ఎలిగేటి లతీక అనిల్‌లను మరియు వైద్యుడు ఉదయ్ కుమార్‌లను పద్మ శాలి సేవా సంఘం, యువజన సంఘం పోపా సంఘ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తాజా మాజీ చైర్మన్ మోర హనుమాన్లు మాట్లాడుతూ మార్కండేయ మహర్షి యొక్క జీవిత వృత్తాంతాన్ని వివరిస్తూ మార్కండేయ మహర్షి అత్యంత చిన్న వయసులోనే శివ భక్తి అలవర్చుకొని ముల్లోకాలకు ఆరాధ్య దైవంగా పూజలందుకుంటున్నారని మార్కండేయ జయంతి సందర్భంగా సభ్యులందరికీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, కార్యదర్శి మామిడాల లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, సిరిపురం రఘు, కోశాధికారి సిలివేరి నర్సయ్య, అష్టమ వాడ పెద్దలు, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, కార్యదర్శి ఆడేపు రాజీవ్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సత్యనారాయణ, సింగని సతీష్, కోశాధికారి బొమ్మకంటి నవీన్, సంయుక్త కార్యదర్శి అనుమల్ల చంద్ర తేజ, గంట్యాల ప్రవీణ్, సలహా దారులు అడేపు నర్సయ్య, పోపా అధ్యక్షులు ఎలిగేటి రాజకిశోర్, ప్రధానకార్యదర్శి గుట్ట సత్యనారాయణ, గుట్ట యతి రాజం, గోపాల్ అశోక్,మహిళ సంయుక్త కార్యదర్శి కస్తూరి కృష్ణవేణి, కార్యవర్గ సభ్యులు తాటిపాముల లక్ష్మి, పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ శ్రీనివాస్ ని ప్రశంసించిన కరీంనగర్ సిపి అభిషేక్ మొహాంతి

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రం లో ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 1 వరకు 5 రోజుల పాటు నిర్వహించిన 3వ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో కరాటే విభాగం లో ఆఫీసియల్ రేఫరీగా విజయవంతంగా విధులు నిర్వహిం చినందుకు గాను జగిత్యాల పట్టణానికి చెందిన కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మరియు కోచ్,జాతీయ రేఫరీ మర్రిపెల్లి శ్రీనివాస్ ని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సిపి అభిషేక్ మొహాంతి ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్య దర్శి జనార్ధన్ రెడ్డి, కరాటే అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ వసంత్ కుమార్‌తో పాటు పలువురు డిఎస్ పి లు, సీఐ లు, ఎస్ ఐ లు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు ప్రలోభాలకు లొంగవద్దు

### సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



విద్యార్థులు చెడు ప్రలో భాలకు లొంగకుండా, క్రమశిక్షణతో విద్యనభ్య సించాలని మెటుపల్లి సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని, ఉన్నత చదువులు చదువుకొని, ఉన్నత శిఖారాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు సరైన లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళిక బద్దంగా చదివితే, ఉన్నత స్థాయికి వెళ్తారని తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారికి, కొనేవారికి, డ్రగ్స్ వాడేవారికి శిక్షలు కఠినంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి నేరాలకు పాల్పడకూడదని, ఒకవేళ నేరాలకు పాల్పడితే ఎలాంటి ఉద్యోగాలు రావని సూచించారు. అలాగే పలువురు న్యాయ వాదులు వివిధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీస్ అధికారులకు, న్యాయవాదుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు శంకర్ రెడ్డి న్యాయవాది అందజేసిన వివేకానందుని బుక్స్ ను జడ్జి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఇండియన్ పోలీస్ సేవాపథకం అవార్డు అందుకున్న సిఐ నిరంజన్‌రెడ్డితో పాటు, రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న ప్రిన్సిపల్ , రాష్ట్రస్థాయి నాలుగవ ర్యాంకు సాధించిన ఇంటర్మీడియట్ విద్యార్థి గాయత్రి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ ఐ కిరణ్ కుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, సెక్రెటరీ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వ రరావు, న్యాయవాదులు వెంకటనర్స య్య, వెంక టస్వామి, ఒజ్జెల శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్, వంగ వేణు, శంకర్ రెడ్డి, ఆకుల మానస, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

### పేదింటి మహిళ పెళ్ళికి పుస్తె మట్టెలు అందజేత

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో నివసిస్తున్న సాయమ్మ అనే పేదింటి మహిళ కుమార్తె రమ్య వివాహానికి పుస్తె, మట్టెలు, పట్టు చీరను ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెట్‌పల్లి సిఐ నిరంజన్ రెడ్డి చేతులమీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సమాజ హితం కార్యక్రమాలను నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను సిఐ అభినందించారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అనేది పేద ప్రజలకు సహాయం చేయడానికి స్థాపించబడిన ఒక స్వచ్ఛంద సంస్థ అని, ఈ సంస్థ అనేక సంవత్సరాలుగా పేద ప్రజలకు సహాయం చేస్తోందని, విద్య, వైద్యం ఇతర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుడు షాకీర్‌కు సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాకీర్ సిద్ధికి 12వ వార్డు అయ్యప్ప టెంపుల్, రబ్బానీ పుర కాలని వాసులు శనివ్నార సన్మానించారు. కెనాల్ కట్టపై సీసీ రోడ్డు లేకపోవ డంతో కాలని వాసులకు, వ్యవసాయ పనులకు వెళ్లే వ్యవసాయదారులకు వర్షా కాలంలో నీరు నిలిచి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ కెనాల్ కట్టపై అయ్యప్ప దేవాలయం నుండి రబ్బానీ పుర వరకు ఒక కోటి పదకొండు లక్షల రూపా యల తో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి రోడ్డు వేయించిన సందర్భంగా షాకీర్ సిద్ధికిని సన్మానించినట్లు కాలని వాసులు తెలిపారు. తమ కాలనీ సిసి రోడ్డు కోసం నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, ఉపేందర్, ఉప్పుల గంగాధర్, మక్కల పెద్ద రాజయ్య, చందు, రాము, లక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన కృష్ణారావు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుటుంబాలను శనివారం కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. మండలంలోని వర్ష కొండ గ్రామంలో బాధిత కుటుంబాలను సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆస్పత్రిలో అక్కడ కోలుకుం టున్నాట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కృష్ణా రావు కల్పించారు. వర్ష కొండలో సహకార సంఘం ఏర్పాటు చేయాలని కృష్ణారావుకు గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, ఎంపిటిసి అక్కినపల్లి జలేష్, తదితరులు పాల్గొన్నారు.

### మృతి చెందిన సాగర్ కుటుంబానికి ఆర్థిక సహాయం


మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ సభ్యుడు శ్రీరామ్ సాగర్ అనారోగ్యంతో మృతి చెందడంతో సంఘం సభ్యుడైన సాగర్ కు సంఘం ఆధ్వర్యంలో ఆయన భార్యకు పదిహేను వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ అనంతరం వారు మాట్లాడుతూ కష్టకాలంలో ఈ డబ్బులు ఉపయోగపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఏశమేని గణేష్ , ఉపాధ్యక్షులు జనగాం రమేష్ , బిజనపెల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి చౌదరి శివ, కోశాధికారి మాతంగి శ్రావణ్, సహాయ కార్యదర్శి కాత వినయ్ , డప్పు శ్రీను, రైటర్ అంకమల్ల మహేష్, మొండెద్దుల అనిల్, మారంపల్లి రాజశేఖర్, ఎరుబోతుల రాజు, కాతా వినయ్, భజరంగ్ తాడస్, నక్క అజయ్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు

### ఫర్టిలైజర్ షాప్ యజమానులకు షోకాజ్ నోటీసులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



నిబంధనకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఎర్దండి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీనివాస ఫర్టిలైజర్, భర్తీ పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వసుద ఫర్టిలైజర్ షాప్ యజమాలకు షోకస్ నోటీసులు జారీ చేసి, లైసెన్స్ రద్దు పరచడానికి నివేదిక కోరుట్ల సహాయ సంచాలకులకు పంపినట్లు ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ షాపులను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బిల్లు బుక్కులు. స్టాక్ రికార్డులు. ఈపాస్ యంత్రాల ద్వారా ఎంతమందికి ఎరువులను అందజేశారు వాటన్నిటినీ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎర్థండి ఫర్టిలైజర్ షాపులో ఒకే వ్యక్తిపై అధిక యూరియా బస్తాలు అమ్మడంతో షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగిందన్నారు. బర్తి పూర్ ఫర్టిలైజర్ షాప్ లో ఎఫ్ సి ఓ ప్రకారం రికార్డు లేనందున షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. మండలంలో ఉన్న ఫర్టిలైజర్ షాప్ దుకాణాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈపాస్ యంత్రాల ద్వారానే కొనుగోలు జరపాలని సూచించారు. ఫర్టిలైజర్ షాపులలో అధిక ధరలకు విక్రయించిన. నిబంధనలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

### ఘనంగా భక్త మార్కండేయ జయంతి

మల్లాపూర్, ప్రభాతవార్త:



అచంచలమైన అన్నిర్వచనమైన భక్తిశ్రద్ధలకు సాక్షాత్తు పరమశివున్ని పూజించి సేవించి మెప్పించి ఒప్పించి సాకరం చేసుకున్న పద్మశాలీల మూల విరాట్ అయిన శ్రీ భక్త మార్కండేయని జయంతి ఉత్సవాలను మల్లాపూర్ మండల కేంద్రంలో పద్మశాలీల సంఘ భవనమైన మార్కండేయ భవనంలో జయంతి ఉత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి ఉత్సవంతో పద్మశాలీలందరూ భక్తి పరవశంలో మునిగి తేలారు మార్కండేయని చరితను మార్కండేయ పారాయణాన్ని మార్కండేయ దైవమైన శివ సంబంధిత శివపురాణాన్ని ఈరోజు భక్తులు శ్రవణానందంగా విని పరవశించిపోయారు ఇట్టి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పద్మశాలీలు భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలీల అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ దీప్యమానమైన మార్కండేయ భక్తి చరిత్ర అనంత కోటి భక్త జనానికి ఒక మార్గదర్శనయమైన చరిత అని చిరంజీవ భక్త మార్కండేయుని జీవితం అనన్య సాధ్యం అనితర సాధ్యం ప్రతి పద్మశాలి ప్రతి భక్త మార్కండేయని భక్తులు ఆయన యొక్క ఆధ్యాత్మిక సేవలతో భవిష్యత్తు తరాలకు మార్కండేయని భక్తి జాలాన్ని అలవర్చుకోవాలని సూచించారు ఈ జయంతి ఉత్సవంలో మల్లాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అలాగే పద్మశాలి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపురం రవీందర్ పద్మశాలి యువ చైతన్యం సామాజిక సేవకులు రుద్ర రాంప్రసాద్ మల్లాపూర్ పద్మశాలీలు మార్కండేయ భక్తులు, పుణ్యరోజు నాడు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### కార్యకర్త అంతిమయాత్రలో పాల్గొన్న జువ్వాడి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండలం వేముల కుర్తి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్



నాయకుడు బర్మా నగేష్ అంతిమయాత్రలో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. మెట్పల్లి మండలం చింతలపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగా గ్రామంలో మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొ న్నారు. ఆయన వెంట వెంకటాద్రి, పెంట లింబాద్రి, అంకతి రాజన్న, మేడిపల్లి గంగారెడ్డి, బాస మల్లేష్, ద్యావతి నారాయణ, అందుగుల నగేష్, అందుగుల సుభాష్ తదితరులు ఉన్నారు.

# మంచి నీటి సరఫరా పనులను పరిశీలించిన కమిషనర్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

మంచినీటి సరఫరా పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ పరిశీలించారు. గట్టిపల్లి నుండి సరఫరా అవుతున్న నీటి పైపులతోపాటు లీకేజీల ను పరిశీలించి మాట్లాడుతూ ప్రజలకు అందించే త్రాగునీటి లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేసేందుకు తగిన జాగ్రత్తలు చేపట్టాలని మరమ్మత్తులు ఏమైనా ఉంటే త్వరితగతిన పూర్తి చేసి త్రాగునీటి లో ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలన్నారు .రానున్నది వేసవి కాలం కాబట్టి ముందే సరఫరా విధానాన్ని పరిశీలించి లీకేజీలు లేకుండా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సక్రమంగా నీరు అందించేలా కృషి



చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక అశోక్ నగర్ సమీపాన ఉన్న మంచి నీటి బావి తో పాటు విద్యుత్ వాడకాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. కమిషనర్ వెంట సిబ్బంది ఉన్నారు.

# సిరిసిల్ల వార్త

## అంబేద్కర్ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహార పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అల్పాహార కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జెడిపిహెచ్ఎస్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పొలాస మల్లేశం అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగుల రమాదేవి, బొల్ల మంజుల, ఐత సత్యనారాయణ, సామల రమాదేవి, బాలే గంగాభవాని, సిరిపురం జ్యోతి, జంగిటి భానిచందర్ , రమాదేవి పదవ తరగతి విద్యార్థుల పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి శోభాయాత్ర

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలో మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మార్కండేయ జయంతి సందర్భంగా పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో మార్కండేయ మహా యజ్ఞం పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం మార్కండేయ శోభాయాత్ర భక్తుల కోలాటాల శోభయాత్ర నిర్వహించారు. శోభ యాత్రలో కేసుల ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, పద్మశాలి కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట,ప్రభాతవార్త:



సైబర్ క్రైమ్ పై షీ టీం సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యక్షతన సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది సాయి కిరణ్, శిరీష లు మాట్లాడుతూ సమాజంలోని భారతీయ యువత ఏ రకంగా సైబర్ క్రైమ్ కి గురవుతున్నారో దాని బారి నుండి ఎలా తప్పించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. ఎవరైనా సైబర్ ప్రాడు కి గురైనట్లయితే కేవలం గంటలోపే 1930 కి కాల్ చేసినట్లయితే నష్టం జరగకుండా జరిగిన నష్టాన్ని తిరిగి రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. విద్యార్థులు ఆన్లైన్ బెట్టింగులు, ఆన్లైన్ గేమ్ లకు పాల్పడి మోసపోవద్దని కోరారు. మహిళలు సోషల్ మీడియాలో తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోటోలు షేర్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే వారితో మాట్లాడకూడదని ఎవరితో ఏమైనా సమస్యలు ఉన్న పక్షంలో తమకు తెలియజేస్తే వారి పేరును గోప్యంగా ఉంచి వారి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అత్యవసర పరిస్థితులలో సమస్య ఎదురైతే షీ టీం నెంబర్ 8712656425 కు కాల్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వాణి, ధర్మపురి, ఆంజనేయులు, శ్రవణ్, ఆదివిష్ణు, బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, సుచరణ్, జగన్నాథం, మహేష్, శైలజ దీపికా, భార్గవి లతోపాటు తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కరీంనగర్ పశు గ్రామీణా భివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారము గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామం లో ఉచిత పశు వైద్య గర్భకోశ వ్యాధి శిబిరాన్ని నిర్వహించారు. దూడలలోని నట్టల నివారణకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. అదేవిధంగా ఎక్కువ పాలు ఇచ్చే గేదె యజమానులైన అంజిరెడ్డి, కోటరీ బాబులను గుర్తించి వారిని సన్మానించారు. వారికి పాలక్యాన్లు అందజేశారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ రాంబాబు, సభ్యులు తిరుపతిరెడ్డి, చిన్నబి, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల వ్యవసాయ అభ్యాసన

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పొలాస కళాశాల విద్యార్థులు వ్యవసాయ అభ్యాసన నిర్వహించారు .కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మండలంలోని పొత్తూర్ లో వ్యవసాయ అనుభవ పూర్వక కార్యక్రమములో భాగంగా భూసార మరియు సాగు నీటి సేకరణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వేసే పంటలకు వ్యవసాయ భూమిలో ఏ పోషకాలు అందుతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లలిత , విద్యార్థులు శ్రీధర్, తిరుపతి, తిరుమల, స్నిగ్ధ, సిరి,వైష్ణవి, మాధురి, మణిదీప్, మరియు రైతులు రొండ్ల కర్ణాకర్ రెడ్డి, గుంటి మహేష్, చెరుకు రవీందర్ రెడ్డి, చెరుకు అభిలాష్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణ పై ప్రతిజ్ఞ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జాతీయ కుష్టి వ్యాధి నివారణలో భాగంగా శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో కుష్టి వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ నిర్వహించారు. కుష్టు వ్యాధి నివారణ పై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యులు సురేష్, డిపిఎమ్ఓ దేవ్ సింగ్, సి హెచ్ ఓ రమేష్ ఏఎన్ఎం విజయ లతోపాటు ఆశ వర్కర్లు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన ఎన్నారైలకు సన్మానం

చందుర్తి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో శివాలయ నిర్మాణానికి 200 గజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన ప్రముఖ ఎన్నారై మోతె బాబు, ఆల యంలో విగ్రహాల ఏర్పా టుకు ముందుకు వచ్చిన బొజ్జ కిషోర్ లను సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఆలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఎన్నారై మోతె బాబు సుమారు 25 లక్షల విలువగల స్థలాన్ని ఆలయానికి కేటాయించడంతో సన్మానించి అభినందించారు, అలాగే బొజ్జ కిషోర్ రెండు లక్షల విలువగల దేవత విగ్రహాలను అందజేసేందుకు ముందుకు రాగా ఘనంగా సన్మానించారు, ఇదే గ్రామానికి చెందిన ఎన్నారై ఐర్నేని శ్రీనివాసరావు ఆలయ నిర్మాణానికి తనవంతుగా 1,50,000 ఇచ్చేందుకు ముందుకు రాగా శ్రీనివాసరావు తండ్రి రాజేశ్వరరావు కూడా ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు పొంచే ట్టి తిరుపతి, డిష్ రవి,గోట్టే ప్రభాకర్,లింగాల మల్లయ్య, చిలుక భూమేష్,ప్రసాద్,మల్లేశం,పులి సత్యం గౌడ్,భాస్కర్,కత్తి గంగాధర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

-కాంగ్రెస్ నేత చరణ్ యాదవ్

.తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 1,ప్రభతవార్త:



తంగళ్ళపల్లి మండలం చింతల్ తాన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చరణ్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఇల్లందుల లక్ష్మి రూ. 37,500 ల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సామంతుల నారాయణ,మెడ కొక్కుల రాజయ్య,కోలపురి ఆగయ్య,మంత్రి చంద్రయ్య,వాసు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రం లోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో శనివారం శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జయంతి పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, అర్చన, పుష్పాలంకరణ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు యెల్లె బాలకృష్ణ, యెల్లె దేవేందర్, శ్రీగాధ గణేష్, యెల్లె దేవేందర్, ఇప్పకాయల దేవయ్య, దేవసాని రమేష్, తుమ్మ రామచంద్రం, అన్నం నరేష్, గంగుల సత్యనారాయణ, యెల్లె గోపి, యెల్లె బంటి, ఇప్పకాయల దేవేందర్ తో పాటు పలువురు సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలయ్యేలా చూడాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**
**- వైద్య సేవలపై గర్భిణులతో ఫోన్‌లో మాట్లాడిన కలెక్టర్**
**- కెజిబివి, జూనియర్ కళాశాల, తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ**

కొనరావుపేట, ప్రభాతవార్త.



గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలయ్యేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. కొనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రి ఆవరణ, ఇన్‌పేషంట్ వార్డు, ల్యాబ్, ఫార్మసీని పరిశీలించారు. ఓపి, రక్త పరీక్షలపై ఆరా తీశారు. అనంతరం పిహెచ్‌సి పరిధిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణులతో కలెక్టర్ నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. ఇక్కడ అందుతున్న సేవలు, మందుల, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. దాదాపు ముగ్గురు గర్భిణులకు ఫోన్ చేసి వివరాలు ఆరా తీశారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు. మండలంలోని గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలు, మందులపై అవగాహన కల్పించాలని, ఈ సేవలను వినియోగించుకునేలాచూడాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిరంతరం వారి ఆరోగ్య వివరాలను సేకరించాలని, వారికి కావాల్సిన మందులు అన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు.

**అన్ని సబ్జెక్ట్‌ల్లో 10జిపిఎ వచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి**

అన్ని సబ్జెక్ట్‌ల్లో 10 జిపిఎ సాధించేలా రానున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆయా సబ్జెక్ట్ టీచర్లకు సూచించారు. కొనరావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, స్టోర్ రూమ్, ఆహారం తయారు చేసే గదిని పరిశీలించారు. కూరగాయలు, సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు మాథ్స్, సైన్స్ పాఠ్యాంశాలు బోధించారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. అలాగే విద్యార్థులకు వైద్య సిబ్బందితో పరీక్షలు చేయించాలని, వారికి కావాల్సిన మందులను అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. అలాగే ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలాగేఇంటర్ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, టాయిలెట్స్‌ను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట పిహెచ్‌సి డాక్టర్ వేణు మాధవ్, కెజిబివి ఎస్ఓ ఇందిరా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేదారీశ్వర్ తదితరులున్నారు.

# సమస్యలు ఉంటే నా దృష్టికి తేవాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట**

ప్రభాతవార్త ఎలిగేడు:



గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్న నా దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు శనివారం మండలంలోని నర్సాపూర్ నారాయణ పల్లి ఎలిగేడు బురహాన్ మియాపేట గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకున్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదు అన్నారు బురహాన్ మియాపేటలో ఇటీవల యాక్సిడెంట్ గురైన దామోదర్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచులు వెంకటేశ్వరరావు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు వెంకటేష్ గౌడ్ ఎలిగేడు మాజీ ఉపసర్పంచి వెంకటేశ్వరరావు గోపు లక్ష్మారెడ్డి కొండ తిరుపతి గౌడ్ లతోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దళితులకు న్యాయం చేకూరుతుంది

**-కాంగ్రెస్ నేత ప్రణవ్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



అణగారిన ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బదుగు, బలహీన వర్గాలకు న్యాయం చేకూరుతుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేతల ఒడితల ప్రణవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రెండేళ్ల ప్రభుత్వ విప్‌గా, ఎమ్మెల్సీగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దళితబంధు నిధుల మంజూరుకు ఎందుకు కృషి చేయాలేదని ఆయన ప్రశ్నించారు. దళితుల భావోద్వేగాలను రెచ్చగొట్టి దళితులతో దళితబంధు రాజకీయం చేశారని ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో జరిగినట్లు దళితబంధు లబ్ధిదారులకే నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కేసిఆర్, కేటిఆర్‌కు దగ్గర అని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయనకు లేదని, ప్రభుత్వ పథకాలపై కౌశిక్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రణవ్ కౌశిక్‌రెడ్డి తీరుపై మండిపడ్డారు. మార్చ్ 31 వరకు అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కౌశిక్‌రెడ్డి ఓర్వలేకపోతున్నాడని, తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదని, ప్రజల వద్దకు వెళ్తే వారే కౌశిక్‌రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని ప్రణవ్ అన్నారు.

**జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. తమ సమస్యల పరిష్కారానికి పలువురు జర్నలిస్టులు ప్రణవ్ నివాసంలో కలవగా వారు తెలిపిన ప్రతి సమస్యను తెలుసుకున్న ప్రణవ్ వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని వారి సమస్యల పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందమల్ల బాబు, దుబాసి బాబు, శ్రీనివాస్, యేసుబాబు, అప్పారీలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డిని, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రుల బృందాన్ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. వి. నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ బలపరిచింది

# తెలంగాణకు అన్యాయం

**- తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్ర బడ్జెట్ తూర్పు రాష్ట్రాలకు వెళ్లిందని దక్షిణాది రాష్ట్రాల వైపు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చూడలేదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ ప్రభుత్వంపై వక్షపాతం చూపుతుందని, తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టులకు బడ్జెట్ లో కేటాయింపులు లేవని ఒక పత్రిక ప్రకటన రూపంలో ఆరోపించారు. రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు కేటాయించకపోతే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. పబ్లిక్ సెక్టార్ స్థానంలో ఉపాధి కల్పన కోసం చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి, కానీ పరిశ్రమలకు బడ్జెట్ లో కేటాయించకపోవడం విచారకరమన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వలేదని, విద్యా, ఉపాధి అవకాశాలతోనే పేదరికాన్ని రూపు మాపవచ్చు, కానీ వాటికి బడ్జెట్ లో ప్రాధాన్యం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఈ బడ్జెట్ లో తీవ్ర అన్యాయానికి గురవడమే కాకుండా అభివృద్ధి తిరోగమన దిశగా వెళుతుందన్నారు.తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతున్నదని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్న వర్గాల వారికే మేలు చేస్తుందని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.

# 4న విద్య కమిషన్ ప్రజా అభిప్రాయ సేకరణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఫిబ్రవరి 4న సమీకృత జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్‌చే రాష్ట్ర నూతన విద్య పాలసీ రూపకల్పన పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రాష్ట్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం విద్యా కమిషన్‌కు బాధ్యతలు అప్పగించిందని, ఇందులో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఫిబ్రవరి 4న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ప్రజాభిప్రాయ కార్యక్రమంలో టీచర్లు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ ప్రొఫెసర్, ఇంజనీరింగ్ కళాశాల, పిజి కళాశాలల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యా నిపుణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను విద్యా కమిషన్‌కు తెలియజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

**-రీజనల్ డైరెక్టర్ కంఅప్పిలేట్ కమీషనర్, షాహిద్ మసూద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రీజనల్ డైరెక్టర్కంఅప్పిలేట్ కమీషనర్, వరంగల్ షాహిద్ మసూద్ పురపాలక సంఘ కార్యాలయమునకు విచ్చేయగా వీరికి మునిసిపల్ కమీషనర్ బి. చిరంజీవి పుష్పగుచ్చంతో స్వాగతము తెలిపారు. తదుపరి కార్యాలయములోని అన్ని విభాగములను సందర్శించి, బర్త్ డెత్ సర్టిఫికెట్లు, భవన నిర్మాణ అనుమతులు, సెల్ఫ్ అసెస్మెంట్లు, ముటేషన్లు , ఇతరములు సిటిజెన్ చార్ట్ ప్రకారము జారి చేయుటకు ఆదేశిస్తూ మార్చి31 వరకు ఆస్తిపన్ను 100 శాతం వసూలు చేయుటకు, పట్టణములో పారిశుధ పనులలో ఎలాంటి ఆటంకము లేకుండా నిరంతర పర్యవేక్షణ చేయుటకు ఆదేశించినారు నూతనముగా విధులలో చేరిన వార్డు అధికారులను అభినందిస్తూ వారికి దిశా నిర్దేశ్యము చేయడము జరిగినది. వీరి వెంట మునిసిపల్ కమీషనర్ బి. చిరంజీవి, మునిసిపల్ సిబ్బంది మరియు వార్డు అధికారులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన డి ఈ ఓ..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి సి హెచ్ వి ఎస్ జనార్దన్ రావు ఆకస్మికంగా శనివారం సందర్శించారు. ఈ



సందర్భంగా డిఇఓ ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరును సమీక్షించి, హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థుల వివరములను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను తరచుగా ఇంటికి వెళ్లడానికి అనుమతించవద్దని ఆదేశించారు. పాఠశాలలో నిర్వహించబడుతున్న వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమం గురించి విద్యార్థులను అడుగగా కార్యక్రమం చాలా బాగుందని, అందులో కెరీర్ గైడెన్స్ , కమ్యూనికేషన్స్ స్కిల్స్ ,ఆరోగ్య పరమైన అంశాలు మొదలైనవి చక్కగా నేర్చుకుంటున్నామని విద్యార్థులు తెలిపారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులందరూ ప్రతిరోజు తప్పకుండా స్టడీ అవర్స్ కు హాజరు కావాలని, రాబోయే వార్షిక పరీక్షలకు పూర్తిస్థాయిలో సంసిద్ధత కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.మధుసూదనాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నూతన కమిటీ..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గట్టుదు ద్దనపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన



కమిటీ నియమించినట్లు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ గౌరవ అధ్యక్షుడు కనకం కుమార్ శనివారం తెలిపారు. గట్టుదుద్దనపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కనకం విజయ్, ఉపాధ్యక్షులు మంద సంపత్, కనకం సాగర్, ఖండే రాజయ్య, కార్యదర్శులు మంద మురళి, కండె రమేష్, కనకం కనకయ్య, సంయుక్త కార్యదర్శులు ఉప్పులేటి సదానందం, కనకం అంజయ్య, కండె గౌతమ్, ప్రచార కార్యదర్శులు మల్లేష్, నాగయ్య, సమ్మయ్య, కార్యవర్గ సభ్యులు సమ్మయ్య,నరసయ్య, అనిల్, ప్రశాంత్,సందీప్, రమేష్, కిరణ్ సాయి ఎన్నికైనట్లు తెలిపారు.

## జాతర ప్రచార రథాలు ప్రారంభం

శంకరపట్నం, ప్రభాతవార్త

శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి జాతర ప్రచార రథాలను శనివారం ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి ప్రారంభించారు. ఈనెల 4 నుండి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తులు హాజరుకావాలని సూచించారు . భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు . ఈనెల 8 న స్వామివారి కళ్యాణం,12 న పౌర్ణమి సందర్భంగా జాతర జరుగుతుందని ఆయన పేర్కొన్నారు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి భక్తులు హాజరయ్యేందుకు . ప్రచార రథాలతో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు



## ఐ ఐ టీ, గణిత శాస్త్రంలో మెలుకువల ప్రదర్శన

చిగురుమామిడి, ప్రభాత వార్త

చిగురుమామిడి మండలం ములకనూరు మోడల్ స్కూల్ లో ఐఐటీ, హైదరాబాద్ రీసెర్చ్ స్కాలర్ బి విక్రమ్ విద్యార్థులకు గణిత, సామాన్య శాస్త్రాలను నిత్యజీవితంలో ఏ విధంగా ఉపయోగించుకోవాలో వినూత్నమైన బోధన సామాగ్రి ని ఉపయోగించి వివరించారు. గణిత శాస్త్రాన్ని పజిల్స్ వినూత్నమైన అభ్యసన కృత్యాల ద్వారా నేర్చుకోవడం వలన విద్యార్థులు తమ మేధో సంపత్తిని పెంపొందించుకోవచ్చని అనేక రకమైన కృత్యాలను చేసి చూపించారు. జూమ్ మీటింగ్ ద్వారా ఐఐటీ చెన్నై ప్రొఫెసర్ శ్రీనివాస




చక్రవర్తి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నిత్యజీవితంలో సామాన్య శాస్త్రాన్ని వినియోగించడం వలన కలిగే లాభాలను, పర్యావరణాన్ని కాపాడుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఏర్పడే నూతన కోర్సులను గురించి వారు వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ పోషక ఆహారము అందిస్తూ సరైన నిద్ర ఉండే విధంగా చూసుకోవాలని ఎలాంటి స్ట్రెస్ కు గురికాకుండ చూసుకోవాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షలో మంచి మార్కులు సాధించే విధంగా ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, గణిత ఉపాధ్యాయులు శైలజ, శ్రీకాంత్, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం ప్రారంభం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణ జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన, ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రమైన రజిని ఫెర్టిలిటీ సెంటర్లో శ్రీలక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా నిర్వహించే ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఘనంగా శనివారం ప్రారంభించడం జరిగింది.అందులో భాగంగా రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రో.డాక్టర్ బంగారి స్వామి, వారి సతీమణి రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్ పర్సన్, సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజిని ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ సుమారు రెండు లక్షల రూపాయలు వరకు ఖర్చు అయ్యే సంతాన సాఫల్య వైద్యానికి ఈ క్యాంపులో నమోదు చేసుకు దంపతులకు కేవలం 1,49,999/ లకు మాత్రమే అందించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపు 1/02/2025 నుండి 28/02/2025 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. నమోదు చేసుకున్న వారినుండి లక్కీ డ్రా ద్వారా పది మంది దంపతులను ఎంపిక చేసి వారికి ఉచితంగా ఐవిఎఫ్ చికిత్సను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ విధంగా గత 4 సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తు న్నామని భవిష్యత్తులో కూడా ప్రతి ఏడు నిర్వహిస్తామని చెప్పారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశ ముఖ్య అతిథి ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ తన తల్లి కీ.శే.బంగారి లక్ష్మి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.అందులో భాగంగా ఉచిత కీలు మార్పిడి వైద్య శిబిరం కూడా వచ్చే ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా కూడా మా అందరినీ ఉన్నత విద్య వంతుల్ని చేయడంలో మా తల్లి పాత్ర మరువలేనిది అని,మాకు మంచి విలువలతో కూడిన విద్యా బుద్ధులను మాకు నేర్పించడం ఆమె చలవే అని అన్నారు. మా జీవితం పూర్తిగా వైద్య సేవకే అంకితం అని అన్నారు. వైద్య రంగంలో వచ్చే ప్రతి ఆధునిక మార్పులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూ పేషెంట్లకు ఎప్పటికప్పుడు తగిన మార్పుల ద్వారా ఆధునిక వైద్య విధానాలు అమలు చేయడంలో ఉత్తర తెలంగాణలోనే రెనే హాస్పిటల్స్ ముందుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, సీనియర్ ఫిజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, క్రిటికల్ కేర్ వైద్యులు డా.కృష్ణారెడ్డి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## పారమితలో ఎగ్జిబిషన్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో శనివారం ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ను పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్య



క్రమంలోభాగంగా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న 400 మంది విద్యార్థులచే చిత్రీకరించిన 280ఆర్టులు, 125 క్రాఫ్టులు మొత్తం 405 కళాకృతులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఇస్రో చంద్రయాన్3 కల్చరల్ హెరిటేజ్, జంతు సంరక్షణ, ప్రకృతి పర్యావరణము క్రాఫ్టుల ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పారమిత పాఠశాలల చైర్మన్ మాట్లాడుతూ మాటలతో వ్యక్త పరచలేని భావాలను ఆర్ట్, క్రాఫ్ట్ ల ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా, తల్లిదండ్రులకు చిత్ర లేఖనం పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ యొక్క ఎగ్జిబిషన్ చాలా మంది, తల్లిదండ్రులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, టి, ఎస్. వి. రమణ, కె హన్మంతరావు, ప్రిన్సిపాల్, గోపీక్రిష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ లో భగవతి విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త;;;

సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్, ఢిల్లీ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఇంగ్లీష్, మ్యాథ్స్ ఒలంపియాడ్లలో కరీంనగర్ భగవతి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చారు. పాఠశాల మొత్తంలో తరగతుల వారిగా ప్రకటించిన ర్యాంకులలో వివిధ తరగతులకు చెందిన 7 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించారని పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు తెలిపారు. అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ 3వ తరగతి నుండి కార్తీక్ 6వ తరగతి నుండి హరిణి, జాతీయ సైన్స్ ఒలంపియాడ్ నుండి ఆరాధ్యరెడ్డి, రవిచంద్ర, అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్లో ఆయేషా, శ్రీనిష్ హరిణి, ఆశ్రిత్సాయి, రవిచంద్ర విద్యార్థులు రెండవ స్థాయికి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి ఒలంపియాడ్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.



## జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి

**జమ్మికుంట/హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ ప్రాంత జర్నలిస్టుల నివేశణ స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం సింగాపూర్ లో ఆయన మాట్లాడుతూ....



జర్నలిస్టుల ఇండ్ల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితుల పక్షపాతిగా ఉండి దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రెండేళ్లు ఎమ్మెల్సీ గా, ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి దళిత బంధు నిధులు విడుదల చేయడానికి ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. దళితుల భావోద్వేగాలను రెచ్చగొట్టి దళితులతో దళిత బంధు రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్టు దళిత బంధు నిధుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకే నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ కు దగ్గర అని చెప్పుకొని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదని, ప్రభుత్వ పథకాలపై కౌశిక్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.

## తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ తాజా, మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు ఐదు సంవత్సరాల పదవి కాలం ఇటీవల ముగిసినందున అతనిని బిఆర్ఎస్



పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 30 వార్డుల అధ్యక్షులు అతని స్వగృహంలో శనివారం పూలదండలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్ తో పాటు వార్డు అధ్యక్షులు ఎల్కపెల్లి రాజేష్, కాటిపల్లి మధుసూదన్ రెడ్డి, బిట్ల శ్రీనివాస్, ఎండి. ఖాదీర్, మాణిక్యం, సాయి, బుర్ర సంపత్, రామస్వామి, జమీర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అయిబు ఫసుద్దీన్, ముద్రగడ నవీన్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగపురి శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, తిరుపతి, పంజాల వీరస్వామి, దీటి భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా అందరూ మమేకమై ఏకతాటి మీదికి వచ్చి విజయాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయినేని రాజేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైస మహేందర్, పాతకాల అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పంజాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మలా సీతారామన్ తెలుగులో ప్రసంగం....

**-- కృతజ్ఞతలు తెలిపిన ప్రతాప రామకృష్ణ**

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**



దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభిస్తూ ఆర్థిక సంవత్సరం 2025 - 26 సంబంధించిన కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. గంటన్నర తన బడ్జెట్ ప్రసంగంలో మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని అత్యంత ఉపయోగకరమైన రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపుతో పాటుగా పలు భారీ ప్రకటనలు చేశారని, ఈ బడ్జెట్ సామాన్యులకు గొప్ప ఉపశమనం కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## కమిషనర్ ను కలిసిన మాజీ చైర్ పర్సన్

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఇటీవల బదిలీ పై వచ్చిన హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ను శనివారం మున్సిపల్ తాజా, మాజీ చైర్ పర్సన్ గందె రాధిక మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గందె రాధిక శ్రీనివాస్ లు పట్టణ అభివృద్ధిలో సంక్షేమ పథకాలలో పారదర్శకంగా ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కుమారస్వామి, గంటి రాజయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల పోరాటానికి ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి లాంటి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ అన్నారు. శనివారం హుజూరాబాద్ లో ఆయన మాట్లాడుతూ మా ఇల్లు మాకు కావాలని జర్నలిస్టులు చేస్తున్న నిరసన పోరాటాలకు ఏఐఎస్ఎఫ్ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అనుమతిని ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వం 70 ఇండ్లకు పైగా నివేశ స్థలాలు ఇవ్వగా జర్నలిస్టులు లక్షల రూపాయలు వెచ్చించి అప్పులు




చేసి ఇల్లులు కట్టుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్థలాలు జర్నలిస్టులకు ఇస్తుందని, సమస్యలు పరిష్కరిస్తుందని ఆశతో ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం అని అన్నారు. గతంలో ఇళ్ల స్థలాలు విషయంలో మనోవేదన చెంది ఇద్దరు జర్నలిస్టులు గుండెపోటుతో మరణించారని అన్నారు. నాలుగు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇళ్ల సమస్యను పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను కలుపుకొని మరిన్ని పోరాటాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కేషబోయిన రాము, జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్, కోశాధికారి ఉద్దునూరి విష్ణు, జిల్లా నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మెకానికల్ వర్క్ షాప్

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గత ఆరు రోజులుగా జరుగుతున్న మెకానికల్ ఇంజనీరింగ్ వర్క్ షాప్ శనివారంతో ముగిసింది. వర్క్ షాప్ ల వల్ల విద్యార్థులకు తమ విభాగంలోని కొత్త కొత్త విషయాలపై అవగాహన కలుగుతాయని, విద్యార్థులకు ఇలాంటి వర్క్ షాపులు ఎంతో ప్రయోజనం కలిగిస్తాయని కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ అన్నారు. ఈ వర్క్ షాపులో కళాశాల




ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య, హైదరాబాద్ డిఆర్డిఎల్ శాస్త్రవేత్త డాక్టర్ పి. మస్తానయ్య, రిజిస్ట్రర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, ప్రొఫెసర్ డీన్ డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ జి. మల్లయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజూరాబాద్ చేనేత సహకార సంఘంలో శనివారం శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా మార్కండేయ స్వామికి పూజలు చేసి తమను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, పూజారి కుసుమ నాగరాజు, ఉపాధ్యక్షులు వేముల యాదగిరి, మేనేజర్ నక్క వైకుంఠం, రాజగోపాల్, గుండేటి దేవయ్య, సబ్బని రాజేందర్, సంగెం సత్యనారాయణ, కూరపాటి రామచంద్రం, నేత కార్మికులు పాల్గొన్నారు.

## బడ్జెట్ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గుడ్ న్యూస్ లాంటిది

**-- పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్**

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ఆర్థికాభివృద్ధిని పెంచేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, ఈ మేరకు 2025 బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ భారీగా నిధులను కేటాయించారని వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ శ్రేయస్సు, వలసలను పరిష్కరించడానికి, అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ లో భారీగా నిధులను కేటాయించడం హర్షణీయమన్నారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు, ఆరు రంగాల్లో సమూల మార్పుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం మంచి పరిణామన్నారు. వలసలు అరికట్టడంపై అలాగే ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు రుణ సదుపాయాలను కల్పించడం సంతోషకరమన్నారు. ఘనంగా బడ్జెట్‌లో పేదలు, యువత, రైతులు, మహిళలకు పెద్దపీట వేశారన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు పన్ను సున్నా, వృద్ధులకు వడ్డీపై టీడీఎస్ ఊరట, 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు, కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంపు లాంటి అనేక అంశాలు ప్రజలందరికి ఊరటనిచ్చే విషయమన్నారు.



# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు..**
**మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ**

పెద్దపల్లి , ప్రభాతవార్త:



జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు 33 పరీక్ష కేంద్రాలలో జరిగే విధంగా ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల కవర్ సీళ్ల ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన , జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, , ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ, మునిసిపల్, పోస్టల్, ట్రెజరీ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్ఎఫ్‌సిఎల్ టౌన్‌షిప్‌కు చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్ష క్యాట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మ్యాట్ విభాగంలో 8 మందికి, ప్యాట్ విభాగంలో 8 మందికి, ఛాట్ విభాగంలో 13 మందికి గోల్డ్ మెడల్స్, ముగ్గురు విద్యార్థులు ధీరజ్, నాగరిషిక్, ఆద్యలు అద్భుతమైన ఫలితాలను సాధించి నగదు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రవి, డీన్ రమేష్, ఇన్‌ఛార్జి ప్రశాంతి, ఒలంపియాడ్ పరీక్షల బాధ్యులు రాజ్‌కుమార్, అడ్మిన్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ వారిని అభినందించారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరిం చుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్ లో భక్త మార్కండేయ చిత్రపటానికి పద్మశాలీలు పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ లు మాట్లాడుతూ మృకండు మహర్షి సంతానం అయిన మార్కండేయుడు బాల్యంలోనే శివారాధనతో యముడిని జయించి, ఆ పరమశివుడి ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గుణుడు అన్నారు. పద్మశాలీల ఆరాధ్యుడైన మార్కండేయుడి స్ఫూర్తితో ఆధ్యాత్మి కతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే జీవితానికి పరమార్థం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మెరుగు యాదగిరి, పద్మశాలీ సంఘం నాయకులు ఎల్లె పెద్ద వెంకటయ్య గుండ మురళి, సామల హరికృష్ణ, గాదాసు రవి, సామల రాజేంద్రప్రసాద్, కామని వెంకటరమణ, చందు, పెగడ పరశురాములు, వెంకటేష్, రమేష్ , భిక్షపతి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న యువకుడు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



వరంగల్‌కు చెందిన ఎర్రం అనిల్ అనే వ్యక్తి తన నిజాయితీని చాటు కున్నాడు. గోదావరిఖని బస్టాండ్ కాలనీకి చెందిన చిట్యాల రంజిత్ అనే సింగరేణి కార్మికుడు తన పర్స్‌ను బస్టాండ్ సమీపంలో పోగొట్టుకున్నాడు. వరంగల్‌కు చెందిన ఎర్రం అనిల్‌కు ఆ పర్సు దొరకగా, వెంటనే అనిల్ సమీపంలో ఉన్న రామగుండం ట్రాఫిక్ పోలీసులకు అందించి నిజాయితీ చాటుకున్నాడు. రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు ఆదేశాల మేరకు పర్సులో ఉన్న నెంబర్ ప్రకారం చిట్యాల రంజిత్‌ను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. అనంతరం పర్సు దొరికిన అనిల్ చేతుల మీదుగా రంజిత్‌కు పర్సును అప్పగించారు. ఆ పర్సులో ఐదు వందల నగదుతో పాటు ఏటిఎం కార్డు, క్రెడిట్ కార్డు, పాన్ కార్డు, ఆధార్ కార్డు, ఐడెంటి కార్డులు ఉన్నాయి. ఈ సందర్భంగా అనిల్‌ను ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు, ఎస్ఐ హరి శేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, వెంకటేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా విభాగం కార్య నిర్వాహణ కార్యదర్శిగా శారద

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర మహిళా కార్యనిర్వాహణ కార్యదర్శిగా శారద ఎన్నిక చేసినట్లు ఆవిభాగం అధ్యక్షురాలు గుజ్జె తార ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన పద్మశాలి కుల బంధువులందరికీ శారద కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి మహిళ శక్తిని గ్రామ గ్రామాన బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పద వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందించిన అల్పారం శనివారం సాయంత్రం ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నరెడ్ల సునీత ఎంఈఓ సిరిమల్ల మహేష్ విద్యార్థిని విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మాదిగ దండోరా నూతన కమిటీ ఎన్నిక

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం లోని మడక గ్రామంలో కుల పెద్దల సమక్షంలో మాదిగ దండోరా నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షులుగా గోషిక స్వామి ఉపాధ్యక్షులుగా మేకల వెంకటేష్ కార్యదర్శిగా గోషిక నరేష్ కోశాధికారిగా గోషిక కమల్ కమిటీ సభ్యులు హరికృష్ణ అరవిందు లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పేరవేణ రవి శాలువాలతో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో కుల పెద్దలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండికి అభినందనలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మరో ఏడాదికి సింగరేణి సిఅండ్ఎండిగా పదవీ పొడగింపు అయిన సందర్భంగా బలరాం నాయక్‌ను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేసి, అభినందనలు తెలిపారు. వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వారి పదవీ కాలం పొడగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా, వారికి మరో ఏడాది పదవీ కాలం పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. రబోయే కాలంలో సింగరేణి సంస్థ అనేక రంగాలలో వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే నూతన బొగ్గు గనుల ప్రారంభం, నూతన ఉద్యోగ కల్పన, కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఈ సందర్భంగా సిఅండ్ఎండిని కోరారు. ఆయన వెంట ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ ఉన్నారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని హనుమాన్ నగర్‌లో గల పద్మశాలి సేవా సంఘం భవనం వద్ద శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను కాలనీ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులతోపాటు అర్చకులు స్వామి శివదాస్‌చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, సంఘం గౌరవ అధ్యక్షులు గుండేటి ప్రభాకర్, వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయమల్లు, గుడెల్లి లింగయ్య, నెల్లి కనకయ్య, దుబ్బ కుమారస్వామితోపాటు కమిటీ సభ్యులు మెరుగు రాజేశం, దామర్శెట్టి మహేష్, మంతు భిక్షపతి, చిందం రాజేందర్, శ్రీనివాస్, తాటిపాముల రాజ్యలక్ష్మి, దువ్వ శ్రీనివాస్, అధిక సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలో శనివారం శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు,మల్యాల లోని భక్త మార్కండేయ ఆలయంలో జయంతి ఉత్సవాలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించారు, అంతేకాకుండా ముత్యంపేటలో పద్మశాలి సంఘం ,యూత్ ఆధ్వర్యం లో ప్రత్యేకగా పూలమాలలతో అలంకరణతో ఏర్పాటుచేసిన వేదికపై శ్రీ భక్త మార్కండేయుని జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వ హించారు, ఈ సందర్భంగా అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యక్రమానికి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, తాజా మాజీ జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్లు పడవల జ్యోతి ,భోగ శ్రావణి, నాయకులు మిట్టపల్లి సుదర్శన్, బోట్ల ప్రసాద్, పద్మశాలి సంఘ నాయకులు బోడ గోవర్ధన్ , సామల దేవరాజ ్న,బాలె శ్రీనివాస్, సంజీవ్, కుమార్ , కొండ బత్తిని త్రినాథ్, కట్కూరి రాజేశం, మహేష్, చక్రధ ర్, పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని కాట్నపల్లి రుక్మాపూర్ చాకుంట గ్రామాలలో మృతి చెందిన పలువురు కుటుంబాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శనివారం పరామర్శించారు ఈమెరకు రుక్మాపూర్ గ్రామంలోని ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న సందన వేణి కుమారస్వామి తల్లి భూదమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని సందర్శించి సంతాపం తెలిపారు కాట్నపల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన పంబల రాకేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం జిల్లా అధికార ప్రతినిధి పెరుమండ్ల గంగయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న మాజీ సర్పంచ్ చిలుక లింగయ్య నాయకులు మునిగాల చందు గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సైబర్ స్కామ్ లో రూ. 2,49,273 లక్షలు నష్టపోయిన బీటెక్ విద్యార్థి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్(21) బిటెక్ ఫైనల్ సంవత్సరం చదువుతున్నాడు. ఇతనికి 13.01.2025 నాడు టెలిగ్రామ్ యాప్ ద్వారా కాంటెంట్ స్క్వేర్ అనే అడ్రస్ నుంచి ఒక మెసేజ్ అందుకున్నాడు. అందులో వారు 78,530 రూపాయలు డిపాజిట్ చేస్తే 3 లక్షలు వస్తాయని చెప్పడంతో ఒకసారి ఆ డబ్బులను పంపించారు. మెసేజ్ ను నమ్ముతూ పవన్ ఈ మొత్తాన్ని జమ చేశాడు. తరువాత అతను మరోసారి 1,70,743 ని జమ చేశాడు. మొత్తంగా పవన్ సైబర్ క్రైమినల్స్ చేతిలో రూ. 2,49,273 ను కోల్పోయాడు. తన తప్పును గ్రహించి సైబర్ నేరస్తుల మాట విని డబ్బులు పంపించి మోసపోయానని తరువాత పవన్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు. పవన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

# సిద్ధార్థ విద్యాసంస్థలలో వసంత పంచమి వేడుకలు..

సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త** కరీంనగర్ నగరంలోని అన్ని సిద్ధార్థ విద్యా సంస్థలలో చొప్పదండి పట్టణం లోని సిద్ధార్థ విద్యాసంస్థల్లో ఫిబ్రవరి 3న వసంత పంచమి సందర్భంగా వసంత పంచమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణతో పూజా కార్యక్రమాలను నిర్వహిసు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమ విద్యాసంస్థలలో 202526 విద్యా సంవత్సరంలో నూతనంగా ప్రవేశం పొందే విద్యార్థులకు ఫిబ్రవరి 3న ఉచితంగా ప్రవేశాలను తమ విద్య సంస్థలలో కల్పిస్తామని తెలిపారు .ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు .తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎందరో విద్యార్థులు ఉన్నత శిఖరాలలో ఉన్నారని తెలిపారు దేశ విదేశాలలో స్థిరపడి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకున్నారని తెలిపారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు

# ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన లంక రాజయ్య వెన్నుపూస వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు వారిది పేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు 5 లక్షల వరకు అవుతాయని వైద్యులు తెలపడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి 5 లక్షల ఎల్ఓసిని అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్దసాని రంగన్న పలువురుకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఎంఎస్పి అధ్యక్షునిగా గణపతి నియామకం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



ఎంఎస్పి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల ఎంఎస్పి అధ్యక్షునిగా గుండ్ల గణపతిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడు ముందుండి పనిచేస్తానని, నాపై అపార నమ్మకంతో నాకు అందించిన ఈ పదవిని నిష్టతో, వన్నెతెచ్చే విధంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని గణపతి అన్నారు. తనకు నియామకానికి సహకరించిన గౌరవ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, కరీంనగర్ జిల్లా ఇంచార్జి రుద్రారపు రాంచంద్రం, తునికి వసంత్, ఎర్ర ఆదిత్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం సందర్శించారు క్యాంటీన్లో అందజేస్తున్న సేవలను గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలతో కలిసి క్యాంటీన్లో భోజనం చేశారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మహిళలకు సూచించారు. స్వశక్తిపై ఎదగాలనుకునే మహిళలకు ప్రభుత్వం చేయూతనందిస్తోందని తెలిపారు. స్వశక్తి క్యాంటీన్ ను ప్రారంభించి ఆదర్శంగా నిలిచిన క్యాంటీన్ నిర్వాహకులను అభినందించారు.

# కొండగట్టు అంజన్న సేవలో డీజీపీ జితేందర్

మల్యాల, ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు ,ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాల తో పాటు ఆంజనేయ స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు,కాగా రాష్ట్ర డిజిపి రాక సందర్భంగా పోలీసులు గౌరవ వందన నిర్వహించారు, కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డీఎస్పీ రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి, ఆలయ అధికారులు పాల్గొన్నారు

# కుష్టి వ్యాధి పై విద్యార్థులకు అవగాహన

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని లిటిల్ ఐలాండ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో కుష్టి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి విద్యార్థులకు చర్మ సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కడారి రవికుమార్ సూపర్వైజర్ శ్రీదేవి ఆశ వర్కర్ అనసూర్య పలువురు పాఠశాల సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు



# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి మొండి చేయి

- ఎన్నికలు ఉన్న రాష్ట్రానికే బడ్జెట్‌లో పెద్దపీట
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



కేంద్ర ప్రభుత్వం 2025-26కు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి మొండి చేయి చూపించారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శించారు. అన్ని వర్గాలను ఈ బడ్జెట్ నిరాశ పరిచిందని, వరుసగా ప్రజలకు పదోసారి నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ, పివి నర్సింహ రావు, డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రులుగా ఉన్న సమయంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లు దేశాన్ని మరోస్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. గత పది సంవత్సరాలతోపాటు ప్రస్తుత బడ్జెట్ పూర్తిగా విఫలమై దేశ పురోగతిని అడ్డుకున్నాయని అన్నారు. ప్రజలను గందరగోళ పరచడమే ప్రధాన మంత్రి మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లక్ష్యమని ఈ బడ్జెట్‌తో మరోసారి స్పష్టమైందని, పేదలు, యువత, రైతులు, మహిళలు ఈ నాలుగు వర్గాలను అభివృద్ధి ఇంజన్‌లుగా పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చెప్పిన నాలుగు వర్గాలకు పూర్తిగా విస్మరించిందని అన్నారు. రాష్ట్రంలో 8 మంది బిజెపి పార్లమెంట్ సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న సాధించింది సున్నా అని విమర్శించారు. కేవలం ఎన్నికలున్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వర్గాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని అన్నారు. మొదటి నుంచి కేంద్ర ప్రభుత్వం ఇదే ధోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటుందని దుయ్యబట్టారు. ఢిల్లీ, బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర బడ్జెట్ తయారు చేసినట్లు ఉందని అన్నారు. ఐదు సార్లు బడ్జెట్‌లో బీహార్ అంశాలను ప్రస్తావించారని, బడ్జెట్‌లో తెలంగాణ అంశం కానీ, పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్ట్ గురించి మాట్లాడ లేదని తెలిపారు. విభజన హామీలు, ట్రైబల్ యూనివర్శిటీ గురించి చెప్పలేదని అన్నారు. తెలంగాణను బడ్జెట్‌లో నిర్లక్ష్యం చేశారని, తెలంగాణతో తమకు బంధం లేదని ఈ రోజు బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరూపించిందని ధ్వజమెత్తారు.

# వేములవాడ వార్త

## ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరవ్వద్దు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఎలాంటి సమాచారం లేకుండా ఉద్యోగులు విధులకు గైర్హాజరవ్వద్దని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. కొనరావుపేట మండల కేంద్రంలోని ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. తహశీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. మండల స్థాయి అధికారులు విధుల్లో భాగంగా క్షేత్రస్థాయిలోకి వెళ్తే కార్యాలయంలో ఉన్న సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ వెంట పిహెచ్‌సి డాక్టర్ వేణు మాధవ్, కెజిబివి ఎస్ఓ ఇందిరా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేదారీశ్వర్ తదితరులున్నారు.

## వేములవాడ రూరల్ గ్రామాల అభివృద్ధికి ఐదు కోట్ల 35 లక్షలు మంజూరు

- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
- వేములవాడ తెలంగాణ చౌక్ లో సీఎం, మంత్రులు, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు పాలాభిషేకం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం ఐదు కోట్ల 35 లక్షలు నిధులు మంజూరు కు కృషిచేసిన చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేదూరి రమేష్, రూరల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోమాల ప్రవీణ్, ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి సంబరాలు చేసు కున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పని చేస్తున్నారని అన్నారు, గత ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, పట్టణంతోపాటు గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా



ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాం, యూత్ కాంగ్రెస్ నాయకులు ,గ్రామ శాఖ అధ్యక్షులు , నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ త్రిశంతి మహోత్సవం

- పాల్గొన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల కేంద్రంలోని మండల పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ శివ భక్తి మార్కండేయక దేవాలయంలో ఘనంగా శ్రీ శివ భక్తి మార కండేయక త్రిశంతి మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్‌కు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, మందాల లింబయ్య, బాశెట్టి నాగరాజు, అజీమ్ పాషా, ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్, చందనగిరి గోపాల్, గొట్టె రుక్మిణి, నందు గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, నాయకులు ముదాం సత్యం, దాస రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహాచారి, మాజీ సింగల్ విండో చైర్మన్ లక్ష్మారెడ్డి, నిత్యానందం, ప్రదీప్, పద్మశాలి సంఘం నాయకులు వెంకన్న, మంచకట్ల రమేష్, హరిబాబు, కిరణ్ తదితరులున్నారు.

## దళిత విలేకరిని పరామర్శించిన ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

రాయికల్ ప్రభాతవార్త :

రాయికల్ పట్టణానికి చెందిన దళిత విలేకరి చింతకుంట సాయికుమార్ ను గత నెల 24వ తేదీన గుర్తుతెలియని దుండుగులు దాడిచేయగా అతడిని జగిత్యాల జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ పరామర్శించారు. దళిత విలేకరి పై దాడిచేయడం హేయమైన చర్య అని అన్నారు దాడిచేసి దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష విధించాలని కోరారు ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

## విద్యార్థులకు స్నాక్ కార్యక్రమం ప్రారంభం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట తెలంగాణ మోడల్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి మురళీ నాయక్ శనివారం ప్రారంభించారు. 01.02.2025 నుంచి 20.03.2025 వరకు ఉంటుందని, ఎస్ఎస్‌సి విద్యార్థుల స్టడీ అవర్స్, ప్రత్యేక తరగతుల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అంచ శివ కుమార్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యురాలు మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు బాధ్యతల అప్పగింత

కొనరావుపేట, ప్రభాతవార్త.

బిజెపి పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న కార్యకర్తలకు మండల బిజెపి అధ్యక్షులు మిర్యాల్‌కర్ బాలాజీ వివిధ బాధ్యతలను అప్పగిస్తూ ప్రకటించారు. బిజెపి మండల ఉపాధ్యక్షులుగా చింతల పర్శ రాం, ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి శేఖర్, మండల కార్యదర్శిగా వేల్పుల తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా పాక మహేష్‌లను వారికి మండల బిజెపి కార్యాలయంలో నియామకపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జింక వెంకటి, వర్దపల్లి వామన్, చల్ల జితేందర్ రెడ్డి, బోయిని నర్సయ్య, నాగరాజు, పొన్నం మహేష్, జలంధర్, విజయ్, అక్షయ్ తదితరులున్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

చందుర్తి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం చిన్న సత్యారెడ్డి కి ముఖ్యమంత్రి సహాయని కింద మంజూరైన 21 వేల రూపాయల చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుడికి అందజేశారు, సత్యారెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆస్పత్రిలో వైద్య చికిత్స కోసం ఈ ఆర్థిక సహాయని మంజూరు చేశారు, ఆర్థిక సహాయం మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగుల లచ్చిరెడ్డి మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, నాయకులు ముస్కు మల్లారెడ్డి,బుర్ర వెంకటి గౌడ్,ఆనందం, అన్వర్ పాషా,కుమ్మరి స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

చందుర్తి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో మార్కండేయ స్వామి జయంతి వేడుకలను శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, స్థానిక మార్కండేయ స్వామి ఆలయంలో మార్కండేయ స్వామికి భక్తులు ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, ప్రతి సంవత్సరం ఆలయంలో మార్కండేయ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు లింగాల మల్లయ్య, కత్తి తిరుపతి గౌడ్, పోతరాజు నగేష్, రవీందర్ రెడ్డి, గోట్టే ప్రభాకర్,రామారావు, చిలక దేవరాజం, సత్యం, శంకర్, బైరి విజయ్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలి

**-మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్**
**-ఆలయ కమిటీ నూతన అధ్యక్షునిగా ఏకుల రాజనర్సు**

మంథని ప్రభాతవార్త:



కరీంనగర్ రేకుర్తి పరిధిలోని కంకాలమ్మ, కేతేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్ తెలిపారు. శనివారం మేదరి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మధిరే రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంకాలమ్మ, కేతేశ్వర ఆలయ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కరీంనగర్ పట్టణ కమిటీ అధ్యక్షులు ఏకుల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్, అదనపు ఎస్పీ నల్లమల రవి లతోపాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, జిల్లా బాధ్యులు తదితరులు హాజరయ్యారు. ఆలయ కమిటీ నూతన కార్యవర్గంతో మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జరిగిన శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆలయ కమిటీ నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన ఏకుల రాజనర్సు ను జిల్లా అధ్యక్షులతో పాటు రాష్ట్ర కమిటీ బాధ్యులు, మేదరి సంఘం కుల బంధువులు హాజరై శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అంతకముందు కంకాలమ్మ, కేతేశ్వర ఆలయంలో రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నాయకులు, కరీంనగర్ పట్టణ కమిటీ నాయకులు, మేదరి కుల సంఘ సభ్యులు అందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్ మాట్లాడుతూ..కరీంనగర్ పరిధిలోని రేకుర్తి కంకాలమ్మ, కేతేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని సూచించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో నిర్వహించే కౌటాల, కంకాలమ్మ దేవి జాతర మాదిరిగా రేకుర్తి కంకాలమ్మ, కేతేశ్వర ఆలయ పరిధిలో జాతరను నిర్వహించి మేదరి కులస్తుల ఐక్యతను చాటాలని వారు పిలిపించారు. అదేవిధంగా మేదరి కులస్తులు అభివృద్ధి చెందే విధంగా ఆలయ కమిటీ తోపాటు విభాగాల బాధ్యులు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు సుల్వ కనుకయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గైని రమేష్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్, సిరిసిల్ల జిల్లా గౌరవ అధ్యక్షులు కోన శ్రీనివాస్, వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్, ఎమ్మెల్సీ అభ్యర్థి రాపాల రాజు, కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు పిట్టల కనకయ్య, వెంకట నరసయ్య, మధిర రమేష్, వాసం సర్వేశ్వర్, శనిగరం సతీష్, మధిర నాగరాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంథని వార్త



## దేశ ప్రజలను నిరాశపరచిన కేంద్ర బడ్జెట్

**-శశి భూషణ్ కాచే**

మంథనిరూరల్ ప్రభాతవార్త:



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన 2025 26 వార్షిక బడ్జెటు దేశ ప్రజలను నిరాశ పరిచిందని టిపిసిసి ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమీటీ సభ్యులు శశిభూషణ్ కాచె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ నుండి 8మంది బిజెపి ఎంపిలను ప్రజలు ఎన్నుకున్నా, రాష్ట్ర ప్రభుత్వ పలు ప్రాజెక్టుల కు విజ్ఞప్తి చేసినా కేంద్రం పట్టించుకోలేదన్నారు, బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేదని ఆవేదన వ్యకం చేశారు. బడ్జెటు ప్రవేశపెట్టిన అనంతరం జాతీయ స్టాక్ మార్కెట్ కుప్ప కూలడం వల్ల మధ్య తరగతి ప్రజల ఆశలు ఆవిరైనాయని. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర చట్ట బద్ధత పై ప్రస్తావన లేదని. బడ్జెటు కార్పోరేట్లకు అనుకూలంగా, పేదలకు వ్యతిరేకంగా వుందని ఆరోపించారు.

## 4న గౌతమి షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రారంభం

మంథనిరూరల్ ప్రభాతవార్త:



ఫిబ్రవరి 4న గౌతమి షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రారంభించనున్నట్లు మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేలా మారుతి తెలిపారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని విద్యార్థి యువత ప్రారంభించి 41 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గౌతమి షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ను ఏర్పాటు చేయనున్నామని, ఉత్సాహవంతులైన కళాకారులు, రైటర్లు, కెమెరామెన్లు, ఆర్టిస్టులు, సింగర్ లు సంప్రదించాలన్నారు. ఈనెల 11న ఘంటసాల వర్ధంతి సందర్భంగా కళాకారులకు సత్కార కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఫిలిం డైరెక్టర్ ప్రొడ్యూసర్ సాదుల శ్రీనివాస్, షార్ట్ ఫిలిం డైరెక్టర్ నారమల్ల కృష్ణ, ఆర్టిస్టు తాటి శ్రీనివాస్ గౌడ్, యాక్టర్ కోటపాటి సమ్మయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

ఓదెల ప్రభాతవార్త:



మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకొని శనివారం ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేశారు ఈ కార్యక్రమంలో ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం గౌరవాధ్యక్షులు మెరుగు భిష్మచారి క్యాతం రాజేంద్రప్రసాద్ తాటికొండ రామచంద్రం క్యాతం వెంకటేశ్వర్లు వడ్డేపల్లి పరంధాములు సింగని నర్సింగ్గం సింగని శంకర్ శంకరయ్య క్యాతం సదానందం శ్రీనివాస్ మాడేటి సతీష్ వంగరి చందు తాళ్ల చరణ్ గుండేటి కుమార్ తిరుపతి కడేర్ల రమేష్ వీరితోపాటు కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## ఫారెస్ట్,ఎన్విరాన్మెంట్ అడ్వైజర్ ను కలిసిన జి.యం

రామగిరి ప్రభాతవార్త :



సింగరేణి సంస్థ అటవీ,పర్యావరణ సలహాదారు ఎం.సి.ఫర్గెయిన్ శనివారం రామగుండం రీజియన్ లో పర్యటించారు. పదవీ బాధ్యతలను స్వీకరించిన తర్వాత మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా వారిని ఇల్లందు క్లబ్ నందు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, తదితరులు ఉన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం

ప్రభాతవార్త ఎలిగేడు:



కాంగ్రెస్ ప్రభుత్వం పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో విద్యార్థులకు అల్పాహారం అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో శనివారం ఎలిగేడు ధూళికట్ట సుల్తానపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్ రావు ఎంఈఓ నరేంద్ర చారి లు అల్పాహారాన్ని అందించారు

## కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహ నసదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త:

జనవరి 30 నుండి 13 ఫిబ్రవరి 2025 వరకు స్పర్శ కుష్టి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి తెలిపారు.అలాగే శనివారం రోజున స్పర్శ్ కుష్ఠు అవగాహన కార్యక్రమం పక్షోత్సవాల్లో భాగంగా జూలపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో సిబ్బంది తో కలిసి,కుష్ఠు వ్యాధి అవగాహన ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా,కుష్ఠు వ్యాధిగ్రస్తులకు మహాత్మా గాంధీ అందించిన సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చర్మం పైన మొద్దుబారిన,స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉన్నట్లయితే ఆరోగ్య కేంద్రం కి వచ్చి పరీక్షించుకోవాలని అన్నారు.వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా సమీప భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి3 జియం

రామగిరి ప్రభాతవార్త:



జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. జనవరి నెలలో ఆర్.జి3 ఏరియాకు నిర్దేశించిన 5.88 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.84 లక్షల టన్నులు అనగా 99 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 45.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 43.01 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 95 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.67 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ నవంబర్ నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.09 లక్షల టన్నులు అనగా 94 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.60 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.74 లక్షల టన్నులు అనగా 105 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

# వైభవంగా మార్కండేయ జయంతి వేడుకలు

**ఆలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:

స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ధర్మపురి లోని మార్కండేయ స్వామి దేవాలయంలో శనివారం మార్కండేయ జయంతి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఉదయం వేళలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయాన్ని దర్శించుకుని, జ్యోతి ప్రజ్వల చేసి సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు కొంక సుధీర్ , ప్రధాన కార్యదర్శి అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక

**-భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్షలో జిల్లా స్థాయికి**

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి ఆదర్శ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ,తృతీయ స్థానాలు సాధించి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి తెలిపారు. స్థానిక ధర్మారం మండల కేంద్రం లో ఈ నెల 31వ తేది శుక్రవారం రోజు లీ.శి.ది (మండల వనరుల కేంద్రం) విద్యా శాఖ, ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్సు టీచర్స్ తెలంగాణఆధ్వర్యం లో నిర్వహించిన ధర్మారం మండల స్థాయి ఫిజిక్స్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్ష లో ధర్మారం ఆదర్శ పాఠశాల పదవ తరగతి కి చెందిన ఎన్.స్వాతి మరియు పి. సిద్ధా ర్థమండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ,తృతీయ స్థానాలు సాధించి జిల్లా స్థాయి కి ఎంపిక కావటం జరిగింది. ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ సైన్సు అనేది మానవ జీవితానికి పునాది అని మానవ మనుగడకు భవిష్యత్తు కు ఆధారమైన భౌతిక శాస్త్రం లో విద్యార్థులు విజేతలుగా నిలవటం పై సంతోషం వ్యక్తం చేస్తూ, విజయానికి కృషి చేసిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించటం జరిగింది. సిద్దార్థ మరియు స్వాతి జనవరి 4 వ తేది మంగళవారం రోజు పెద్దపల్లి జిల్లా స్థాయి భౌతికశాస్త్ర టాలెంట్ టెస్ట్ కి ధర్మారం మండలం తరుపున పాల్గొంటున్నారని, జిల్లా స్థాయి ఎంపిక పట్ల ధర్మారం ఆదర్శ పాఠశా ల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నరేంద్రబాబు,శ్రీలత ఉపాధ్యాయ బృందం అభినందించటం జరిగింది.

## సామాజిక సేవలో బ్యాంక్ అఫ్ బరోడా ఆదర్శం

**-పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్, ఆట వస్తువులు వితరణ**

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖ వారు సామాజిక బాధ్యతతో సమాజంలో భాగస్వామ్యం అవుతూ, కొత్తపేట లోని ప్రాథమిక పాఠశాలలో,అలాగే అంగన్ వాడి కేంద్రం విద్యార్థులకు, 100 ప్లేట్స్ ఆట వస్తువులు , చార్ట్స్ అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు , అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్ అనిల్, పాఠశాల విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయ బృందం,పాల్గొన్నారు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు,కాగా ఖాతాదారులకు నిత్యం పలు రకాల సేవలు అందిస్తూ,సమాజంలో కూడా భాగస్వామ్యం అవుతున్న బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త పేట అధికారులను పలువురు అభినందిస్తున్నారు.

## చలో కలెక్టరేట్

**– తాజా మాజా సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్**

బుగ్గారం ప్రభాతవార్త:



జనవరి జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఇటీవల ప్రభుత్వం వెలువరించిన ఎంపిటిసి స్థానాలలో నిర్ణయాలు సరైందిగాలేదని బుగ్గారం చందాయ్య పల్లె కలిపి రావడంపై పరిపాలన విషయంలో ఇబ్బంది ఉంటుంది గ్రామ ప్రజలు తో కలిసి అదనపు ఎంపీటీవో ఎండి అఫ్జల్ మియా కు వినతి పత్రం అందజేశారు సుమలత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని శనివారం రోజు బుగ్గారంలో రెండు ఎంపీటీసీలు స్థానాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో కు వివరించడం జరిగిందని వచ్చే సోమవారం చలో కలెక్టరేట్ చలో ప్రజావాణి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాము అన్నారు బుగ్గారంలో రెండు ఎంపీటీసీ స్థానాలు ఏర్పాటు చేసేంతవరకు నిరసన ఆగదన్నారు. బుగ్గారం గ్రామవాసులు అందరూ సిద్ధంగా ఉండి సాధించుకుందాం అన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి బంజారా పల్లె తండ గ్రామానికి చెందిన ఇస్లావత్ నవీన్ శ్యామల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను, ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఈ కార్యక్రమానికి వారి వెంట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు

ధర్మారం ప్రభాతవార్త :

ధర్మారం మండలం ధర్మపురి తెలంగాణ రాష్టంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకులాల్లో 5, 6, 7, 8, 9 తరగతుల ప్రవేశం శనివారంతో ముగియగా టి జి పి ఏ రాష్ట్ర కమిటి అభ్యర్తన మేరకు ప్రభుత్వం మరొక 5 రోజులు పోడిగించడం జరిగినది. ఇందుకు గాను బడుగు బలహీన వర్గాల పిల్లలకు మరింత అవకాశం ఇచ్చిన ప్రభుత్వానికి మరియు గురుకులాల కార్యదర్శులకు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు ఆంబాల ప్రభాకర్(ప్రభు), ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, జిల్లా ఇంచార్జి సిలుముల సంజీవ్, జిల్లా నాయకులు సుంచు మల్లేశం, కాల్వకుమార్, మెరుగు తిరుపతి, గుండేటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి ఉత్సవలు

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీర్పూర్ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆడెపు రవి, ప్రధాన కార్యదర్శి సత్తన్న, గ్రామ సంఘాల అధ్యక్షులు శ్రీనివాస్, రామచంద్రం, సత్తన్న, వెం మరియు మండలం లోని అన్ని గ్రామాల పద్మశాలి కులస్తులు కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.




## మహాసభలను జయప్రదం చేయండి

**- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్**

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఈనెల కోరుట్లలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ పిలుపునిచ్చారు. శనివారం పెగడపల్లి మండల కేంద్రంలో బీడీ వర్కర్స్ ఫెడరేషన్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల హక్కుల సంక్షేమ పథకాలు అమలు కొరకు ,బీడీ కార్మికులు కార్మిక క్షేత్రమైనటువంటి కోరుట్లలో ఈ నెల 30, 31 న జరిగేటటువంటి రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.. కోరుట్ల పట్టణంలో జరిగేటటువంటి రాష్ట్ర 2వ మహాసభలు కార్మికుల సమస్యలు చర్చించుకోవడానికి దోహదపడతాయి అని అన్నారు. కార్మికుల ఆరోగ్యపరంగా ఉచిత చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, మండల నాయకులు రాచర్ల సురేష్, వెంగల్ దాస్ బుచ్చయ్య, బీడీ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రముఖుల చిత్రపటాలకు పాలాభిషేకం

ఎండపల్లి ప్రభాతవార్త:

ఆర్యవైశ్య కులదేవత వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సందర్భంగా మండలంలోని రాజారాంపల్లి వివేకానంద చౌరస్తా వద్ద తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్ర రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండలం ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు రాయన్న సదాశివ్, రవికిరణ్, సాగర్, శ్రీను, రమేష్ ఆంజనేయులు, సంతోష్,మునిందర్ సతీష్ రమేష్ ,చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు,

## వైభవంగా మార్కండేయ జయంతి వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని శ్రీరాముల పల్లె, లోత్తునూర్, వెనుగుమట్ల, రంగదాముని పల్లి గ్రామాల లోని మార్కండేయ ఆలయాలలో పద్మశాలి సంఘ సభ్యులు భక్తిశ్రద్ధలతో వైభవంగా మార్కండేయ జయంతి వేడుకలను నిర్వహించారు.మార్కండేయ జయంతిని పురస్కరించుకొని పద్మశాలి సంఘ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చారు. ముందుగా ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారికి అభిషేకం ,హోమం నిర్వహించారు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూ జా కార్యక్రమాలలో పాల్గొన్నారు వారికి దాతలచే అన్న ప్రసాదం అందించారు. గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు రాఘవపట్నం ,రాపల్లి, చందోలి లలో స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. మార్కం డేయ ఆలయ కమిటీ అధ్యక్షులు వాసం తిరుపతి వెనుగుమట్ల,సామల చిన్న గంగారం లోత్తునూర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి గొల్లపల్లి,స్వర్గం లక్ష్మీనారాయణ వెనుగుమట్ల , కోప్పు గంగాధర్,కొప్పు రమేష్ ,అందే లక్ష్మణ్, అంకం లింబాద్రి, ఎనగందుల శంకర్, అంకం లక్ష్ మీనారాయణ, రాజంగి సత్తయ్య, గూడూరు రాజన్న, అంకం భూమయ్య, చౌటపల్లి రఘునందన్, చౌటపల్లి తిరుపతి, గుండేటి సత్యనారాయణ, జక్కుల నాగరాజు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూడాలి

- కులం ఒక బలం బలగంగా పని చేస్తుంది
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఘనంగా జిల్లా ముదిరాజ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త :





ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందేలా ముదిరాజ్ నాయకులు కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కళ్యాణ లక్ష్మీ గార్డెన్స్ లో జరిగిన రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు అందరు కలిసి కట్టుగా మొన్నటి ఎన్నికల్లో ఎన్నుకున్న నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఉన్న ముదిరాజ్ కులస్తులకు నూతన కార్యవర్గం ఒక దిక్సూచిగా అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలును అందరికి అందేలా చూడాలని కులం ఒక బలం బలగం లాగా పని చేస్తుందని మనం కలిసి గట్టుగా ఉండి ఇతర కులాలను కలుపు కొని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. గ్రామాల్లో ప్రశ్నించే వారికి గొప్ప గుర్తింపు ఉంటుందని మీకు అండగా ఉంటానని సాటి బీసీ బిడ్డలుగా బీసీ,ఎస్టీ ఎస్సీ, లకు అండగా ఉండాలని తెలిపారు. పని చేసిన వారికి ప్రజలు తప్పకుండా పట్టం కడతారని వారికి గుర్తింపు తప్పకుండా వస్తుందన్నారు. నాకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్నా ఈ రోజు మీ ముందు ఉన్నానని ముదిరాజ్ ల చిరకాల కోరిక బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. మిడ్ మానేరు డ్యాం లో చేపల పెంపకానికి కేజీ కల్చర్ ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని మత్స్యకారులు ఈ పథకాన్ని వియోగించుకోవాలని చెప్పారు. ప్రభుత్వం తరఫున సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాహుల్ గాంధీ దేశంలోని అసమానతలు రూపుమాపడానికి కుల గణన జరగాలని పేర్కొన్నారని దానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కుల గణన నిర్వహించడం జరిగింద న్నారు. బీసీ ల రిజర్వేషన్ పెంపుతామని ప్రజా ప్రభుత్వంలో ఇంపుమించు 50 కోట్లతో 16 కులలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ కలిసి గట్టిగా ఉండాలని మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. మహాత్మా జ్యోతి రావు పూలే పేరును ప్రజా ప్రభుత్వంలో ప్రగతి భవన్ కు ప్రజా భవన్ గా నామకరం చేశామని మహనీయుల అడుగు జాడల్లో నడుస్తూ ముందుకు పోదామని ముదిరాజ్ జిల్లా సంఘ భవనానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు బొజ్జ కనకయ్య, జల్ల వెంకటస్వామి, చొప్ప రాంచంద్రం, లాల దేవయ్య, కరుణాల భద్రాచలం, ముదిరాజ్ సంఘం జిల్లా అద్యక్షుడు చొక్కాల రాము తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈవో**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సి న చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్ని కలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటి ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. ఈ ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటిని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ..మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో పట్ట భద్రులకు సంబంధించి 51 పోలింగ్ కేంద్రాల , ఉపాధ్యాయులకు సంబంధించి . ప్రస్తుతం అధికారుల వద్ద 149 పట్టభద్రులు, 20 ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో డిస్పోస్ చేయడం జరుగుతుందని అన్నారు. జగిత్యాల జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. జగిత్యాల జిల్లాలో మొత్తం 51 పోలింగ్ కేంద్రాలను పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు కామన్ గా ఏర్పాటు చేశామని అన్నారు. పట్టభద్రులకు ప్రత్యేకంగా 20 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారులు మధు సుధన జీవాకర్ రెడ్డి ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లను తనిఖీ చేసి పలు రికార్డులను లైసెన్స్ బిల్ బుక్ లను రిజిస్టర్లను క్షుణ్ణంగా కలెక్టర్ పరిశీలించారు. అలాగే గత సంవత్సర ప్రస్తుత సంవత్సర సబ్సిడీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.సంఘం పరిధిలో ఎరువుల విక్రయాల ను కలెక్టర్ పరిశీలించి. ఎరువుల విక్రయం విషయం లో సంఘాలు నియమ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘాల కార్యదర్శుల కు మండల వ్యవసాయ అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు.కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి సిహెచ్ఓ మనోజ్ కుమార్ ఎమ్మార్వో ,ఏ. ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా పరిశీలనకు స్పెషల్ డ్రైవ్

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తకుండా, నీటి సమస్య రాకుండా కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు . జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, మిషన్ భగీరథ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు . జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించేందుకు కలెక్టర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించాలన్నారు. జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి? ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయన్నారు. వేసవి కాలం దృష్యా జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలన్నారు. ఆయా మండలాల వారీగా పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ అధికారులతో ఒక బృందాన్ని వేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 1వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని షెడ్యూల్ విడుదల చేశారు. అధికారుల బృందం సమస్యలను గుర్తించి, వాటిపై నివేదిక అందజేయాలని సూచించారు. దీంతో రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్ళేలా కార్యాచరణ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సిద్ధం చేయనున్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలకై మహా ర్యాలీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఆర్ టిఫ్ ఫీజు బకాయిల కోసం 400 మంది మెనేజిమెంట్ సభ్యులతో ధర్నా చౌకులో ధర్నా మహా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు గత 16 నెలలుగా ప్రభుత్వము ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడం వలన కళాశాలలను నడపడం భారంగా మారింది అని సిబ్బందికి జీతాలు చెల్లించ లేక భవనాలకు అద్దెలు చెల్లించలేక తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నాం అంటూ చాలా సార్లు మా ఆవేదనను ప్రజా ప్రభుత్వము లోని నాయకులందరినీ కలిసి విన్నవించాము. చివరగా ఉపముఖ్యమంత్రి డిసెంబర్ నెలలో 20 వ తేదీ నాడు డిగ్రీ పిజి కళాశాలకు బకాయి ఫీజులను చెల్లిస్తామని మాకు పూర్తి హామీ ఇచ్చారు కాని ఇంతవరకు ప్రభుత్వం 5 మొత్తాన్ని కూడా చెల్లించక పోవడం వలన మాలో ఆందోళన తీవ్రమై సిబ్బంది నుండి భవన యజమానుల నుండి అప్పు ఇచ్చిన వారి నుండి తీవ్ర ఒత్తిడి పెరగడం తో ఫీజు బకాయిలు వెంబడే చెల్లించాలి అని నిరసనను తెలియజేశారు ప్రభుత్వం స్పందించి 10 రోజులలో న్యాయం చేయనట్లయితే మేము కఠినమైన నిర్ణయానికి వెళ్లాల్సి వస్తుందని అవసరమైతే కళాశాలలను నిరవధికంగా బంద్ చేసి పరీక్షలను కూడా నిర్వహించమని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి మేనేజ్మెంట్ సభ్యులు అన్ని యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి (కె యు) సీతారాం రెడ్డి (ఓ యు) నాగేందర్ రెడ్డి (ఎం జి యు) వెంకటేశ్వర రావు (ఎస్ యు) నారాయణ గౌడ్ ( పి యు) సంజీవ రెడ్డి ( టి యు) జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు రామా రావు భాస్కర్ రావు రమేష్ నాగయ్య నర్సింహా యాదవ్ మారయ్య జైపాల్ రెడ్డి గాయత్రి శ్రీనివాస్ వేణుమాధవ్ సైదా రావు స్పందన శ్రీనివాస్ రెడ్డి నర్సయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు